సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/


ఆదివారం • 11 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 195 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

నిరసన జ్వాల..



ఎస్టీల్లో చేర్చాలని 46 రోజులుగా చేస్తున్న దీక్షలో భాగంగా రోడ్డుపైకి వచ్చి బైఠాయించి నినాదాలు చేస్తున్న మత్స్యకారులు ఫోటోగ్రాఫర్, విశాఖపట్నం.

పట్టు..పట్టు..
హోదా కొట్టు





ప్యాకేజీలతో రాష్ట్రం ముందంజ కష్టమే
నిధులిచ్చినా విడతల విధానంలోనే
హోదా వస్తేనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

అమరావతి, న్యూస్‌లీడర్ : ఏపీ హక్కుల సాధన కోసం చట్ట సభల్లో ఉద్యమిస్తున్న ఆంధ్ర ఎంపీలు ముఖ్యంగా ప్రత్యేక హోదా కోసం పట్టు పట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మన ఎంపీల ఆందోళనలు కేంద్రాన్ని ఆలోచనలో పడేశాయి. అయిదు రోజుల పాటు టీడీపీ ఎంపీలు చేసిన ఆందోళనలకు కాంగ్రెస్, వైసీపీ ఎంపీలు కూడా మద్దతునిచ్చారు. హోదా ఎందుకివ్వరంటూ ప్రశ్నించారు. అంతేనా తెలంగాణ ఎంపీలు సైతం ఆంధ్రకు న్యాయం చేయాలంటూ సభలో డిమాండ్ చేయడం ఉద్యమాన్ని కొత్త మలుపు తిప్పింది. హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చూస్తే ఎప్పటికప్పుడే కొత్తగా పాత పాట పాడుతున్నారు. అయితే ఎట్టకేలకు విభజన హామీలు అమలుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. అయితే ఏపీకి తక్షణ ప్రయోజాలు ఒనగూరే హోదాను మాత్రం పక్కదోవ పట్టిస్తున్నది. హోదా స్థానంలో ప్యాకేజీ అంశాన్ని అమలు చేస్తామని కేంద్రం చెబుతున్నది. అయితే విభజన హామీలలో ముఖ్యమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి, రాజధాని నిర్మాణం, విశాఖకు రైల్వే జోన్, లోటు బడ్జెట్‌కి నిధులు భర్తీ వంటివాటి కంటే హోదాతో ఏపీకి తక్షణ ప్రయోజనాలు ఒనగూరుతాయి. ఇప్పుడు నిధులు మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ ఆ నిధులు

మిగతా 2లో ▶

సీపీఎస్ రద్దు చేసే వరకు
పోరాడుతాం

• ఐక్యంగా ఉద్యమిస్తాం • ఉద్యోగుల హక్కులను సాధించి తీరుతాం

పెన్షన్ సాధన సమితి ప్రతినిధులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాలరాసే కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలన్ని సంఘటితమై ఉద్యమించాయి. పెన్షన్ సాధన సమితిగా ఏర్పడి ఐక్య పోరాటినికి నాంది పలికాయి. దీనిలో భాగంగా పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం జీవీయంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు కె.ఈశ్వరరావు

మిగతా 2లో ▶

రైల్వేలో 13 వేల మంది
ఉద్యోగులపై వేటు



దిల్లీ: ఎటువంటి సమాచరం లేకుండా ఎక్కువ కాలం పాటు సెలవులు పెట్టిన ఉద్యోగులపై రైల్వే చర్యలు తీసుకోనుంది. త్వరలో రైల్వే శాఖలో భారీగా ఉద్యోగుల కోత ఉండనుందట. చాలా కాలం పాటు అనధికారిక సెలవులో ఉన్న ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనుంది. ఈ మేరకు ఇప్పటివరకు అలా సెలవులో ఉన్న 13వేల మంది ఉద్యోగులను గుర్తించింది. వారిని త్వరలోనే విధుల నుంచి తొలగించనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. రైల్వే పనితీరును మెరుగుపరిచేందుకు, ఉద్యోగుల్లో నిబద్ధతను పెంచేందుకు ఇటీవల రైల్వేశాఖ ఓ డ్రైవ్ చేపట్టింది. ఇందులో భాగంగా చాలా కాలంగా సెలవులో ఉంటున్న సిబ్బంది వివరాలను సేకరించింది. 'మొత్తం 13 లక్షల మంది ఉద్యోగుల్లో 13వేల మంది చాలా కాలం నుంచి అనధికారికంగా సెలవులో ఉంటున్నట్లు గుర్తించాం. వారిపై క్రమశిక్షణ చర్యలను ప్రారంభించాం. అలాంటి ఉద్యోగులను విధుల నుంచి తీసేయాలని భావిస్తున్నాం' అని రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఉద్యోగుల జాబితా నుంచి వీరి పేర్లను తొలగించాలని ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

విభజన పాపం కాంగ్రెస్ పార్టీదే

• రాహుల్‌వి మొసలి కన్నీళ్ళు • చాలా చేసాం-ఇంకా చేస్తాం
• ఏపీకి న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం • 'ఆంధ్ర' ఆందోళనకు భాజపా ఎంపీల కౌంటర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ఏర్పాటు సహా విభజన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీలు ఆందోళన చేస్తున్న వేళ కేంద్రంలోని భాజపా తన వంతు ప్రయత్నాలను ప్రారంభించింది. రాష్ట్రానికి ఏమీ చేయలేదని చెబుతున్న ఎంపీలకు కౌంటర్‌గా రాష్ట్రానికి ఏవేమి ఇచ్చామో చెప్పమని పలువురు ఎంపీలను రంగంలోకి దించింది. దీంతో భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఇంతవరకు కేంద్రం చేసిన కేటాయింపులపై గళం విప్పారు. విశాఖ

మిగతా 2లో ▶



పన్ను ఎగవేతకు
ప్రభుత్వం కళ్ళెం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పన్ను ఎగవేతదారులకు నరేంద్ర మోదీ ప్రభుత్వం భారీగానే చుక్కలు చూపిస్తోంది. బ్యాంకు ఖాతాలకు, రెండు లక్షలు దాటిన ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డును తప్పనిసరి చేయడంతో పాటుగా, ఆధార్ లింక్ చేయడం వంటి వాటితో పన్ను ఎగవేతకు ప్రభుత్వం కళ్ళెం వేస్తోంది. తాజాగా అదనపు రిటర్నులలో రూ.1.7

మిగతా 2లో ▶

మళ్లీ 2జీ స్కామ్



న్యూఢిల్లీ : దేశంలో అతిపెద్ద కుంభకోణంగా పేరొందిన 2జీ కుంభకోణం అంశం మళ్లీ తెరపైకి వచ్చేసింది. ఈ కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు నిందితులను నిర్దోషులుగా ప్రకటించిన విషయం తెలిసిందే. తీర్పుపై సుప్రీంకోర్టులో అభ్యర్థన పిటిషన్ దాఖలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు సీబీఐ, ఈడీలకు పిటిషన్ దాఖలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు కేసులో వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్

మిగతా 2లో ▶

త్రివర్ణ పతాక వెలుగుల్లో
బుర్జ్ ఖలీఫా



దుబాయ్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటించనున్న సందర్భంగా దుబాయ్‌లోని ప్రఖ్యాత ప్రాంతాలన్నీ భారతీయ జెండా రంగులతో దేదీప్యమానంగా వెలిగిపోయాయి. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవంతి బుర్జ్ ఖలీఫా, అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ(ఏడీఎన్‌ఓసీ), ప్రపంచంలోనే అత్యంత పొడవైన పిక్చర్ ఫ్రేమ్ 'దుబాయ్ ఫ్రేమ్'లు భారతీయ జెండా రంగులతో వెలిగిపోతూ కనువిందు చేశాయి. దీనికి సంబంధించిన ఫొటోలను యూఏఈలో భారత రాయబారి ట్విటర్ ద్వారా పోస్టు చేశారు. శనివారం సాయంత్రం ప్రధాని మోదీ అబుదాబి చేరుకుంటారు. ఆయనకు ప్రెసిడెన్షియల్ ప్యాలెస్‌లో అబుదాబి యువరాజు షేక్ మహమ్మద్ బిన్ జయిద్ అల్ నెహ్యాన్ ఘనంగా స్వాగతం పలకనున్నారు. పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు పలు ద్వైపాక్షిక అంశాల గురించి చర్చలు జరపనున్నారు. ఆదివారం దుబాయ్‌లో జరగనున్న వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌కు యూఏఈ నేతలతో కలిసి మోదీ హాజరై ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో భారత్ అతిథ్య దేశంగా ఉండనుంది.

జగమేమాయ!



మీ బుద్ధిపోలేదు సార్.. ఇక్కణ్ణించి తరిమేసినా.. దొంగతనంగానైనా ఫైళ్ల దిద్దుబాటు మానడం లేదు!

నిద్రపోతే ప్రాణాలే పోయేవి



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: అదృష్టం బాగుండబట్టి గానీ లేకపోతే 40మంది మహిళల ప్రాణాలు అగ్నికి ఆహుతైపోవాల్సింది వారంతా ప్రమాదాన్ని ప్రారంభ దశలోనే గమనించి ప్రాణాలతో బయటపడ్డారు...దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... వివరాల్లోకి వెళ్తే

మిగతా 2లో ▶

• సేఫ్ హ్యాండ్స్ లేడీస్ హాస్టల్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం
• ప్రాణాలతో బయటపడిన 40 మంది మహిళలు
• అనుమతులు లేకుండానే నిర్వహణ
• ఫైర్ సిబ్బంది బాధ్యతా రాహిత్యం
• హాస్టల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: బాధితులు

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 11-2-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
9997 6/1 - 11/2



HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11313 23/1-24/2

కావలెను
I.T.I చదివిన ఎలక్ట్రీషియన్స్ కావలెను
సిటీ లిమిట్స్ వారు మాత్రమే సంప్రదించగలరు
0891 2711900
94947 81212
11328 04/2-11/2



కావలెను
ప్రముఖ ఎమ్.ఎన్.సి కంపెనీలో పార్ట్/ఫుల్ టైమ్ పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.
అర్హత : పదవ తరగతి ఆపైన
90522 40909
99595 86780
11332 8/2 - 15/2

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్లు కావలెను
92466 69992
11331 07/02 - 14/02

PLOTS FOR SALE
స్మార్ట్ సిటీ విశాఖ నగరం సమీపంలో అతి తక్కువ ధరలకే ఇండ్ల స్థలాలు.
73867 09339
11053 8/2 - 15/2

PLOT FOR SALE
పైడి భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999
11181 12/1-16/2

A.B.C (G.Y.M)
BASHA BODY Care (A.C)
Ladies & Gents
Body Building, Weight Lifting, Fat Loss, Yoga, Aerobics, Fitness Training,
Opening Timings : 5:00am to 9:00pm
RAILWAY NEW COLONY, URVASI
9666820768,7095381396
11404 8/2 - 15/2

ఫ్లాష్..ఫ్లాష్..ఫ్లాష్..
మధురవాడ, పరదేశీపాలెంలో వుడా అప్రూవ్డ్ PLOTS & FLATS గ్రేటర్ కమ్యూనిటీ 2&3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్స్ కలవు.
80% లోన్ సౌకర్యం కలదు.
కార్తికేయ దత్త శర్మ
75699 99446
85220 60006
11401 06/02 - 13/02

కావలెను
INSTANT SAMBAR POWDER
డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను.
వయస్సు : 18 సం॥ - 40సం॥
జీతం : 7000/- to 10,000/-
టు వీలర్ డ్రైవింగ్ చేయగల అమ్మాయి కావలెను.
70361 92719
11200 05/2-12/2

కావలెను
టార్గెట్ లేకుండా జీతం పద్ధతి పై ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్, వి.ఆర్.ఎస్. పర్సన్స్, గృహిణులు కావలెను.
96429 29039
11333 9/2 - 16/2

కావలెను
I.B.L బ్యాంక్‌లో పనిచేయుటకు 10th చదివినవారు ఆఫీస్ అసిస్టెంట్, టెలీకాలర్, డ్రైవర్స్ అర్జంటుగా కావలెను.
జీతం : 8000/- + T.A.
70750 64222
11403 8/2 - 15/2

ఎన్నాళ్లీ సమస్యలు
ఎన్నాళ్లీ సమస్యలు డబ్బు, మనశ్శాంతి, సౌఖ్యం, ఆరోగ్యం అన్నీ చిక్కులే.. అని విసుగుపోయారా! సత్వర పరిష్కారం కోసం సంప్రదించండి..
శ్రీ రుద్రా జ్యోతిష్యాలయం
అక్కయ్యపాలెం, విశాఖ-16
98481 84660
11048 04/2-11/2

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
9998 8/1 - 11/2


మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
• విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతీనెల 5,19 తేదీల్లో
• రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 3,17 తేదీల్లో
• కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 4,18 తేదీల్లో
ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11199 05/2-12/2

PLOTS FOR SALE
4999/- లకే
వుడా అప్రూవ్డ్ ప్లాట్స్
రామనారాయణం ఆనుకొని కొత్తగా నిర్మించిన రింగ్ రోడ్డు దగ్గరలో,విజయనగరం.
93131 88888
92666 88888
11330 06/02 - 13/02

బిజినెస్ ఆఫర్
నిత్యజీవితంలో మనం వాడే నిత్యావసర వస్తువులు బ్రాండెడ్ ఉదా. టాటాసాల్ట్, కోల్గెట్ పేస్ట్, సంతూర్, రిన్‌సోప్స్, 5 to 30% డిస్కౌంట్ పొందుతూ ప్రతినెలా అధిక ఆదాయాన్ని సంపాదించే అద్భుత బిజినెస్ ప్లాన్.
ఆసక్తి గల మిత్రులకు, మహిళలకు మా ఆహ్వానం.
వివరాలకు సంప్రదించడి
95819 87456
11049 05/2-12/2

కావలెను
చికెన్ షాపులో పనిచేయుటకు అనుభవం గల చికెన్ కట్టర్స్ కావలెను.
98858 20860
11051 8/2 - 15/2

కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కోలనీ, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఏలేశ్వరం ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.
8 గంటల డ్యూటి,
మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9000040439
9588 8/2 - 15/2



RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11052 8/2 - 15/2

భగవద్గీత ఉచితంగా నేర్పబడును
అనకాపల్లి గవరపాలెం గౌరీసంఘంలో గల గీతా మందిరం నందు ప్రతి శనివారం సా॥ 5 గంటల నుండి 7 గంటల వరకు
పిల్లలు పెద్దలు అందరూ ఆహ్వానితులే
7675813632
11405 9/2 - 16/2

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

లీడర్
చదవండి !
చదివించండి!!


కావలెను
ఎమ్.వి.పి కోలనీ లో గల ప్రముఖ లేడీస్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు లేడీ వంట మాస్టర్ కావలెను.
ఉచిత వసతి+భోజనం +జీతం
96526 28160
95731 00288
11329 05/2-12/2

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్
మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337
OFFICE

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి. AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118
11050 7/2 - 23/2

పట్టు..పట్టు.. హోదా పట్టు

(మొదటిపేజీ తరువాయి)



విడతలవారీగానే ఏపీకి అందుతాయి. రైల్వేజోన్ అంశం కూడా పేపరు మీద నుంచి కార్యరూపం దాల్చడానికి సంవత్సరాల సమయం కచ్చితంగా పడుతుంది. హోదా అంశం ఏపీకి ప్రకటించిన వెంటనే ప్రయోజనాలు మొదలవుతాయి. పన్ను రాయితీల వల్ల పలు పరిశ్రమలు తరలివస్తాయి. ఇప్పటికే ఏపీలో కంపెనీలు స్థాపించదలచిన వారు వేగవంతంగా కార్యచరణ ప్రణాళికలు మొదలుపెడతారు. ఈ క్రమంలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థిక పురోగతి వేగవంతంమవుతోంది. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన నవ్యాంధ్రకు ఇటువంటి సౌలభ్యాలు ఎంతో అవసరం. విద్య, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిని నియంత్రించేందుకు హోదా రాష్ట్రానికి సంజీవనిలాగా మారుతుంది. ప్రతిపక్షాలు, ఇతర ప్రజాసంఘాలు హోదా కోసం పట్టుబడుతున్నప్పటికీ టీడీపీ ప్రభుత్వం అంతగా ఆసక్తి చూపడంలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విభజన జరిగి నాలుగేళ్లయినా ఇంతవరకు ఎటువంటి హామీలు అమలుపరచకపోవడం వల్లే దక్షిణాది రాష్ట్రాలలో ఆఖరి స్థానానికి ఏపీ పరిమితమయింది. ఎటువంటి హామీలు చేయకపోవడంతో ఎన్‌డీఏ ప్రభుత్వంపై ఏపీ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలకు గట్టిగా సంవత్సరం మాత్రం సమయం ఉండడం వల్ల ఇప్పటికైనా హామీలు అమలుచేయకపోతే గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. హామీలు అమలుచేయకపోతే మిత్రపక్షంగా తప్పుకుంటామని ఇప్పటికే టీడీపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీకి అందాల్సిన సాయంంపై ఏన్‌డీఏ ప్రభుత్వం ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇతర పార్టీలు కూడా ఏపీకి న్యాయం చేయాలంటూ నిలబడడం కలిసొచ్చే అంశం. ఈ క్రమంలోనే విభజన హామీలలో ముఖ్యమైన హోదాపై పట్టుబట్టడం ఆంధ్రప్రదేశ్ ఎంతో అవసరమని రాజకీయ మేధావులు సైతం పట్టుబడుతున్నారు. అలాగే దానిపై ఉద్యమించేందుకు సరైన సమయం కూడా ఇదే. ఈ విడత దాటితో కేంద్రం మిత్రపక్షమైన టీడీపీని కూడా పక్కన పెట్టేసే ప్రమాదం లేకపోలేదు. ఈ మేరకు ఎలాగూ తిరుగుబాటు షురూ అయ్యింది గనుక పనిలో పనిగా హోదా సాధించుకునే దిశగా ఎంపీలు పోరాడాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాడుతాం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఉద్యోగుల ఫించను హక్కును కాలరాసే పీఎఫ్ఆర్‌డీఏ బిల్లు పార్లమెంట్‌లో చట్టరూపం దాల్చటంలో నాటి యూపీఏ ప్రభుత్వానికి, బీజేపీ మద్ధతు తెలిపిందన్నారు. ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించేందుకు కలిసి నడుస్తున్న ప్రభుత్వాల మెడలు వంచి, ఉద్యోగుల హక్కులను సాధించుకునేందుకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, సీపీఎస్, కేంద్ర ప్రభుత్వ సంఘాలన్ని కలిసి డిసెంబరు 16న పెన్సన్ సాధన సమితిగా ఏర్పడి పోంయాటం చేయాలని నిశ్చయించాయన్నారు. పెన్సన్ అనేది భిక్ష కాదని-ఉద్యోగుల హక్కు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్సన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతినే కొనసాగిస్తేనే ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాబోయే ఎన్నికల్లో రాజకీయ నిర్ణయం తీసుకోవటానికి కూడా వెనుకాడబోమన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం పరిధిలో లక్షా 87వేల మంది, కేంద్రంలో 19 లక్షల మంది ఉద్యోగులు వున్నారన్నారు. వీరి నుంచి వసూలు చేసిన వేల కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు గాని, ఉద్యోగులకు గాని ఉపయోగించకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా విధానాలను తీసుకువచ్చారన్నారు. కేరళ, పశ్చిమ బంగా, త్రిపుర రాష్ట్రాల్లో 2004కు ముందు మనకు ఉన్నట్లే ఉద్యోగులందరికీ ఒకే పింఛను ఇస్తున్నారన్నారు. పింఛను, పీఎఫ్, గ్రాట్యుటీ, ఇతర సౌకర్యాలన్నీ ఎటువంటి షరతులు లేకుండా ఇస్తున్నారని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఏపీలో పరిస్థితి దీనికి భిన్నంగా వుందన్నారు. 2004 నుంచి పెన్సన్ సౌకర్యాన్ని రద్దుచేసారని, దీంతో కేవలం గ్రాట్యుటీలో దాచుకున్న సొమ్ము.. అది కూడా షేర్ మార్కెట్‌లో వచ్చిన దాన్ని బట్టి అందుతుందంటున్నారని చెప్పారు. సీపీఎస్‌ను షేర్ మార్కెట్‌లో పెట్టుబడి వ్యాపారంగా మార్చారంటూ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. దీనివల్ల ఉద్యోగ విరమణ తరువాత భద్రత లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను పెనుభూతమై భయపెడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను తరిమికొట్టడానికి ప్రతీ ఒక్కరు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ ప్రతినిధి దేముడుబాబు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటపతిరాజు, పి.పాండురంగ వరప్రసాద్, ఆర్.వి.వీరభద్రరావు, జి.మధు, డి.రాము, కె.జాజులు, పైడిరాజు, కె.శామ్యూల్, టి.ఎస్.వి.ప్రసాద్, కె.బి.బి.రావు, ఉద్యోగ సంఘ నాయకులు ఎస్.సత్తిబాబు, ఎం.శ్రీనివాసరావు, వి.గణేష్, పి.చంద్రరావు, పి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11192 27/1 -11/2

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11044 01/2-16/2

విభజన పాపం కాంగ్రెస్ పార్టీదే

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ కంభంపాటి హరిబాబు, నరసింహారావు మీడియా సమావేశం నిర్వహించి మరీ కేంద్రం ఏపీకి చేసిన వాటిని ఏకరువు పెట్టారు. అంతే కాకుండా కేంద్రం చేసిన సహాయాలను, కేటాయింపులను వివరిస్తూ 27 పేజీల రిపోర్టును విడుదల చేశారు. తొలి కేబినెట్ సమావేశంలోనే పోలవరం ముంపు మండలాలను ఏపిలో కలిపామని, పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు 4 వేల కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో భాజపా వైఖరిని శంకించనవసరంలేదని తాము ప్రాజెక్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టంచేశారు. ఉజ్వల్ పథకాన్ని ఏపి పూర్తి స్థాయిలో వినియోగించుకుంటోందని అన్నారు. ఏపిలో గిరిజన, కేంద్రీయ విద్యాలయాలకు కేంద్రం అనుమతించిందని చెబుతూ, యూనివర్శిటీలకు 10 కోట్లు ఇచ్చామన్నారు. ఏపిలో లక్ష కోట్లతో జాతీయ రహదారులు నిర్మించామన్నారు. దుగ్గరాజపట్నం పోర్టు ఏర్పాటుకు రక్షణ పరమైన అభ్యంతరాలు తలెత్తిన కారణంగా పార్లమెంటు ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తోందన్నారు. దుగరాజపట్నంలో కాకుండా వేరే ఎక్కడైనా పోర్టు ఏర్పాటుకు గల అనుకూలతలను అధ్యయనం చేస్తున్నట్టు చెప్పారు.

ఏపిపై కాంగ్రెస్ వివక్ష చూపిందని, కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని భాజపా ప్రభుత్వం సరిచేస్తోందని వివరణ ఇచ్చారు. విభజన హామీలన్నీ అమలు చేయడానికి కృషిచేస్తున్నట్టు నరసింహారావు చెప్పారు. రాహుల్ గాంధీవి మొసలి కన్నీరని వ్యాఖ్యానించారు. ఏపి వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏపీకే అన్యాయం చేసిందన్నారు. కావాలనే కొందరు పనిగట్టుకుని భాజపా పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

పన్ను ఎగవేతకు ప్రభుత్వం కళ్ళెం

(మొదటిపేజీ తరువాయి)

కోట్ల ఫైల్ చేయడం ద్వారా ప్రభుత్వం డిసెంబర్ వరకు మొత్తం రూ.26,500 కోట్లు ఆర్జించినట్టు తెలిసింది. ఇన్-హౌస్ సమాచారంతోనే నాన్-ఫైలర్స్‌ను ఆదాయపు పన్ను శాఖ గుర్తిస్తుందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్‌కు తెలిపారు. ఈ డేటాను టీడీఎస్, టీసీఎస్ ద్వారా సేకరించిన ఎక్కువ విలువ ఉన్న లావాదేవీలతో పోల్చి చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.2 లక్షలకు పైన జరిపే ప్రాపర్టీ, షేర్లు, బాండ్లు, ఇన్సూరెన్స్, విదేశీయ ప్రయాణం వంటి లావాదేవీలన్నింటికీ పాన్ నెంబర్‌ను తప్పనిసరి చేసినట్టు చెప్పారు. గతేడాది 35 లక్షల నాన్-ఫైలర్స్‌ను గుర్తించామని, ఆ ముందటేడాది ఈ సంఖ్య 67 లక్షలుగా ఉండేదని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. నాన్-ఫైలర్స్‌ను గుర్తించిన అనంతరం పలు కేటగిరీలోకి కేసులను వర్గీకరించి, మానిటర్ చేస్తున్నట్టు అరుణ్‌జైట్లీ తెలిపారు. రిటర్నులు ఫైల్ చేయాలని టార్గెట్ చేసిన గ్రూపులకు టెక్ట్స్ మెసేజ్‌లు, ఈ మెయిల్స్‌ను పంపుతున్నట్టు కూడా పేర్కొన్నారు. వారి స్పందనలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్ట్ ఇన్‌సైట్ అనే కొత్త మెకానిజం ద్వారా మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

నిద్రపోతే ప్రాణాలే పోయేవి

(మొదటిపేజీ తరువాయి)

నగరంలోని ఆశీలమెట్ట వద్ద గల సేఫ్ హ్యాండ్స్ లేడీస్ హాస్టల్‌కు ఎలాంటి అనుమతులు లేవు. పైగా అగ్ని నిరోధానికి అవసరమైన సదుపాయాలు కూడా లేవు. అలాంటి చోట అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి ఫ్యాను వైరు షార్ట్ సర్క్యూట్ కావడంతో హాస్టల్‌లో మంటలు చెలరేగాయి. అయితే అదృష్టవశాత్తూ అది గమనించిన మహిళలు రోడ్డుపైకి పరుగులు తీశారు. మంటలను ఆర్పేందుకు గాను ఫైర్ సిబ్బందిసాయం కోసం వారు ఫైర్ స్టేషన్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎవరూ స్పందించలేదు. పోలీసులకు ఫోన్ చేస్తే వారు సంఘటనా స్థలికి చేరుకుని వాళ్లు కూడా ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. పోలీసుల ఫోన్‌కూ సమాధానం లభించలేదు. దాంతో ఎవరూ ఏం చేయాలేని పరిస్థితి. ఎట్టకేలకు ఒకానొక సమయానికి ఫోన్‌కాల్‌కు స్పందించిన ఫైర్ సిబ్బంది విషయం తెలుసుకుని వెంటనే రావాల్సింది పోయి వింతగా ప్రర్తించారు. ఏం జరిగింది, ఎక్కడ జరిగింది, ఎలా జరిగింది ? అంటూ అనవసరమైన ప్రశ్నలన్నీ వేసి కాలయాపన చేశారు. ఇంతలో జరగాల్సిన నష్టం జరిగిపోయింది. హాస్టల్ యువతులకు సంబంధించిన దుస్తులు,బంగారం, సర్టిఫికెట్లు అన్నీ కాలి బూడిదైపోయాయి. మహిళలకు మెలుకువ వచ్చింది గనుక సరిపోయింది గానీ లేకుంటే వారి ప్రాణాలు కూడా అగ్నికి ఆహుతైపోయేవి. బంగారం దుస్తులు అంటే మళ్లీ కొనుక్కో గలరు.కానీ ఏళ్ల తరబడి కష్టపడి చదువుకుని సంపాదించుకున్న సర్టిఫికెట్లు కాలిబూడిదైపోవడంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. ఫైర్ సిబ్బంది నిర్లక్ష్యం తమ భవితను నాశనం చేసిందని ఏడుస్తున్నారు. ఇకపోతే హాస్టల్‌లో అన్నీ ఇరుకు గదులు కావడం వలన వాళ్లు అక్కడి నుంచి పారిపోవడం మినహా మరే సహాయక చర్యలు చేపట్టేందుకు అవకాశం లేదు.

ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా ?

అగ్ని ప్రమాదం సంభవించి నాలుగో అయిదో ప్రాణాలు గాలిలో కలిసిపోతే గానీ అగ్ని మాపక సిబ్బందిలో చలనం రాదేమో అనుకోవాల్సిన దయనీయ పరిస్థితి దర్శనమిస్తోంది. అర్ధరాత్రి సమయంలో దిక్కుతోచని స్థితిలో ఆ మహిళలు సాయం కోసం ఫోన్ చేస్తుంటే, ఫైర్ సిబ్బంది నుంచి కనీస స్పందన లేదంటే వారి ఉద్యోగాల తీరు ఎలా ఉందో అర్ధమవుతోంది. పైగా వెంటనే బయల్దేరాల్సింది పోయి ఎక్ష ప్రశ్నలు వేసి కాలయాపన చేశారంటే వారు ఎంతగా బాధ్యతను గుర్తెరిగారో కూడా తెలుసుకోవచ్చు. ఇకపోతే అంత సేపు ఫోన్ కాల్‌కు సమాధానం లేదంటే రాత్రి సమయంలో అగ్నిమాపక కార్యాలయంలో సిబ్బంది ఉంటున్నారా ? లేదా ? ఉంటే ఎందుకు స్పందించలేదు ? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.

బాధ్యత లేని యాజమాన్యం...

సేఫ్ హ్యాండ్స్ హాస్టల్ యాజమాన్యం పూర్తి బాధ్యతా రహితంగా వ్యవహరించడం వలనే ఈప్రమాదం జరిగిందనేది నిస్సందేహం. హాస్టల్‌లో ఉన్న గదులను చెక్కలతో పార్టేషన్ చేయడం వలనే ప్రమాద తీవ్రత ఎక్కువైనట్టుగా తెలుస్తోంది. ఏ గదికి ఆ గదిలా ఉంచ కుండా డబ్బుల కక్కుర్తితో గదులను చెక్క గోడలతో విడగొట్టి ఇరుకుగా తయారు చేశారు. దాంతో అగ్ని కీలలు వ్యాపించగానే విభజనకు ఉపయోగించిన చెక్కలు వరుసపెట్టి తగలబడడంతో స్వల్ప వ్యవధిలోనే పెద్ద ప్రమాదం సంబవించింది. ఒక్కో మహిళ నుంచి గది నిమిత్తం నెలకు 5వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.అయినా ఒక్క స్టేఫ్టీ కూడా కల్పించలేదు. ఇంత ప్రమాదం జరిగిన తర్వాత కూడా యాజమాన్యం బాధ్యతా యుతంగా మాట్లాడడం లేదు.ఎందుకు గోల చేస్తారంటూ హాస్టల్‌లో ఉంటున్న వారిపై విరుచుకుపడుతోంది. వెంటనే సదరు హాస్టల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, ఇకపై ఎన్నడూ ఇలాంటి హాస్టల్స్ నడవకుండా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఎస్.ఎల్. నెం. 25/2017-సీ-స
తేది : 6-02-2018

జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ కుసుమంచి వాసుదేవ రావు, తండ్రి ఆదినారాయణ ఈ క్రింద తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము (చ. మీటర్లు)
జగ్గారజుపేట	93/1	418.03 (చ.మీటర్లు)

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్, మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి.శ్రీజన, జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము, విశాఖపట్నం

LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5Crores వరకు House/Flat/Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488

అనుభవం గల వెయిటర్స్, హెల్పర్స్, క్లీనర్స్ కావలెను
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీల్‌మెట్ట, వైజాగ్.
93931 09246
0891 - 2743637
11335 9/2 - 16/2

LEASE / RENT
అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ ఎదురు రోడ్డులో 4 ఫ్లోర్స్ 1000 Sft గల బిల్డింగ్ (గణేష్ స్కేన్స్ ఎదురుగా) హాస్పటల్స్, స్కూల్స్, ఆఫీస్‌లకు అనువైనది.
92466 73199
94945 83444
11406 9/2 - 16/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 10/2 - 13/3

JOBS...JOBS
Fire & Safety Training
ఇచ్చి ఉద్యోగం కల్పించబడును.
Qly : 10th, Inter, Any Degree/PG.
84990 12143
98859 48180
11407 9/2 - 16/2

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్
డయాలసిస్ టెక్నిషియన్
ఫ్లెబోటోమి టెక్నిషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11054 10/2 - 25/2

11న ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ వేంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాధవధార వుడాకాలనీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా నిర్వాహకులు తెలియజేశారు. పలు జబ్బులకు సంబంధించిన డాక్టర్లు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలంతా నిర్వహిస్తారని, ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు.

20న బీఎంఎస్ దేశవ్యాప్త నిరసన


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర బడ్జెట్‌లో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకపోవటాన్ని ఖండిస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 20న దేశ వ్యాప్తంగా నిరసన దినాన్ని పాటించను న్నట్లు ఆ సంఘం జాతీయ ఉపాధ్య క్షుడు, ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ సభ్యుడు మళ్ళ జగదీశ్వరరావు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు గుజరాత్‌లో జరిగిన కేంద్ర బీఎంఎస్ కార్యవర్గం సమావేశంలో నిరసన పాటించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై గత ఏడాది నవంబర్ 17న ఢిల్లీలో బీఎంఎస్ ఆధ్వర్యంలో ఐదు లక్షల మంది కార్మికులతో నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగిందని చెప్పారు. అనంతరం ఆర్థిక మంత్రి ,ఇతర మంత్రులు తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ బడ్జెట్‌లో తమకి ఇచ్చిన హామీలకు సంబంధించి ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు కనీసం వేతనం పెంచాలని, జీఎస్టీ వల్ల నష్టపోయిన సెస్ లేబర్ వెల్ఫేర్ బోర్డులకు చెల్లించాలని, అసంఘటిత కార్మికులు సామాజిక భద్రతకు రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని నష్టాలలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని, తదితర డిమాండ్లతో పాటు 44 రకాల కార్మిక సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు. అయితే తాము ప్రతిపాదించిన ఏ అంశాలను కూడా కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా 20న దేశవ్యాప్త నిరసన చేయనున్నట్లు తెలిపారు. 25వ తేదీ లోగా తమ డిమాండ్లను పరిష్కరించకపోతే 26న అన్ని జిల్లా కేంద్రాలలో,ఫ్యాక్టరీల గేట్లు వద్ద నిరసన పాటించాలని కార్మికులకు పిలుపునిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా అవసరమైతే 46వ భారత జాతీయ కార్మిక సదస్సును కూడా బహిష్కరించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కె.ఎస్.స్వామి, జిల్లా కార్యదర్శి ఎస్.ఆర్.కె.ప్రతాప్, ఎన్టీపీసీ బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పి.ప్రసాద్ పాల్గొన్నారు.

12 నుంచి ఉత్తరాంధ్ర జనఘోష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర విభజన హామీలు, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ వంటి హామీల సాధనకై ఈ నెల 12 నుంచి ఉత్తరాంధ్ర జనఘోష కార్య క్రమాన్ని చేపట్టనున్నట్లు ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ తెలి పారు. నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంథా లయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, ప్రజా, యువజన సంఘాలు, కార్మికులను చైతన్య వంతం చేసి, అందరితో కలిసి ఉద్యమించడమే జనఘోష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తాను పర్యటిస్తానని కొణతాల తెలిపారు. దీనిలో భాగంగా ఆయా ప్రాంతా ల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశా లలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శిస్తాన న్నారు. సమైక్య రాష్ట్రంలో ఉత్తరాంధ్రకు జరిగిన అన్యాయాన్ని, రాష్ట్ర విభజన సం దర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యాన్ని వివరిస్తామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామని, అదే సమయంలో ఉత్తరాంధ్ర చర్చా వేదిక రూపొందించిన 'ఉత్తరాంధ్ర ఏం కోరుతోంది' అనే కరపత్రాన్ని పంపిణీ చేస్తామన్నారు. వీటితో పాటు కళాబృందాలచే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య వంతం చేస్తామన్నా రు. తద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన కోసం కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచుతా మన్నారు. మరో ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని కొణతాల పిలుపునిచ్చారు. కేంద్ర హామీలతో పాటు, రాష్ట్ర బడ్జెట్‌లో అయినా ఉత్తరాంధ్రకు 20 శాతం నిధులు కేటాయించేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించా మన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని ప్రకటించా లని డిమాండ్ చేశారు. ఈశాన్య రాష్ట్రాల తరహా ఉత్తరాంధ్ర, రాయలసీమలో చట్టబద్ధ మైన అభివృద్ధి మండలిని ఏర్పాటుచేయా లన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పన్నుల రాయితీల తో కూడిన ప్రత్యేక హోదాను ప్రకటించాలని, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఆసుపత్రిని విశాఖలోనే ప్రారంభించాలని, గిరిజన విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటుచేయాలన్నారు. విశాఖలో మెట్రో రైలు పనులు ప్రారంభించాలని, ఉత్తరాంధ్ర మరో భోపాల్ కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ పనులను వెంటనే ప్రారంభించి, ఒడిశాతో ఉన్న జల వివాదాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఢిల్లీ పర్యటన విజయవంతం అయిందని కొణతాల రామకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఢిల్లీలో ఆంధ్రులను పట్టించుకునే వారే లేరని, ఆంధ్రులంటే చులకన భావం నెలకొందన్నారు. ఆంధ్రులంటే ఏంటో ఢిల్లీకి చూపి, వారినే ఇక్కడకు రప్పించేలా ఉద్య మాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కొణతాల అన్నారు. జనఘోషను విజయవం తం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్తరాంధ్ర చర్చా వేదిక ప్రతినిధి ఎస్.ఎస్.శివశంకర్, లోక్‌సత్తా నాయకులు ఎం.ఎస్.ఎన్.మూర్తి, రైల్వే శ్రామిక్ యూనియన్ నాయకులు చలసాని గాంధీ, రైతు సంఘం నాయకులు నరసిం హామూర్తి, చీడికాడ జెడ్పీటీసీ సత్యవతి, మాజీ కౌన్సిలర్ ఎ.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

మరో ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలి
ఉత్తరాంధ్ర చర్చా వేదిక వ్యవస్థాపకుడు కొణతాల రామకృష్ణ

13న ఎరుకుమాంబ దేవాలయంలో శివరాత్రి మహోత్సవాలు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని దొండపర్తిలో గల ఎరుకు మాంబ అమ్మవారి దేవాలయంలో ఈ నెల 13వ తేదీన మహాశివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించను న్నట్లు ఆలయ ఈఓ ఎం.నీలిమ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. ఆ రోజు ఉదయం 5 గంటల నుంచి కుంకుమార్చనలు జరుపుతామన్నారు. రాత్రి 9 గంటల వరకు భక్తులకు అమ్మవారి దర్శనం చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి పుర వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్‌ల ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

11న లయన్స్ క్లబ్ శతాబ్ది ఉత్సవాలు

డా. కూటికుప్పలకు స్వర్ణసింహం ప్రదానం - రీజియన్ ఛైర్‌పర్సన్ రమేష్


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ సేవలకు శత వసంతాలు పూర్తిచేసు కున్న సందర్భంగా ఈ నెల 11వ తేదీన ఆంధ్రవిశ్వ విద్యాలయం టీఎల్ఎన్ సభా హాల్‌లో శతాబ్ది ఉత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు రీజియన్ ఛైర్‌పర్సన్ రమేష్ దువ్వాడ తెలియజే శారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శని వారం నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో దక్షిణ లయన్స్ క్లబ్ ప్రతిష్టాత్మక జాతీయ విశిష్ట సేవా పురస్కారం, స్వర్ణసింహం ప్రదానం 43 ఏళ్ళ నుండి వైద్యరంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ కూటి కుప్పల సూర్యరావుకు అందజేయనున్నట్లు వెల్లడించారు. వారితో పాటు హైదా రాబాద్‌లో ఆటా టాటా సంస్థ ప్రముఖ నటుడు కృష్ణ, కేంద ప్రభుత్వ సలహా దారులు సతీష్ రెడ్డిలు విశిష్ట పురస్కా రం అందుకోనున్నారన్నారు. ఈ పురస్కా రాలను డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉపకులపతి ప్రొఫెసర్ సీవీ రావు, భారత ప్రభుత్వ పూర్వ ముఖ్య కార్యదర్శి ఈఏఎస్ శర్మ చేతుల మీదుగా అందుకోనున్నారని చెప్పారు. 210 దేశాలలో 46వేల క్లబ్‌లతో 14 లక్షల మంది సభ్యులతో 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఏకైకా సంస్థ లైన్స్ క్లబ్ మాత్రమేనని కొనియాడారు. ఈ సమావేశంలో ఎస్. మహేశ్వర్, ఎస్. సురేష్ కుమార్, ఎంఆర్. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మిస్ ఇండియా పోటీలకు ఆంధ్రా ముద్దుగుమ్మలు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఎఫ్‌బిబి కలర్స్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురు ముద్దుగుమ్మలు ఎంపిక య్యారు. ఈ మేరకు నరగంలో ద్వారకానగర్ బిగ్‌బజారులో ముగ్గురు ముద్దుగుమ్మలైనా వేణి హర్షితా, ఉప్పలూరి కిరణ్మయి, కామవరపు శ్రేయరా వులను స్టోర్ మేనేజర్ బానుప్రకాష్ అభినందించారు. ఎఫ్‌బిబి కలర్స్ ఫెమినా మిస్‌ఇండియా 2018 కోసం ఆంధ్రప్రదేశ్ నుండి ఈ ముగ్గురు అమ్మాయిలు ఎంపికయ్యారని భానుప్రకాష్ తెలియజేశారు. దక్షిణాది నుండి ఫిబ్రవరి 24న బెంగుళూరులో జరిగే సౌత్ జోనల్ క్రౌనింగ్ సెర్మనిలో పోటీలకు గోల్డెన్ టికెట్లు సాధించడం ఆనందాయకమన్నారు. ఇటీవల బిగ్‌బజారులో భారతదేశంలో అత్యంత ఉత్సాహభరిత, ఆకర్షణీయ అందాల పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో 80 మంది పాల్గొనగా వీరు ముగ్గురు ఎంపికయ్యారన్నారు. ఈ అడ్మిషన్లకు ప్రముఖ తెలుగు సినీ నటుడు ప్రిన్స్ సెసిల్ జడ్జిగా వ్యవహరించారన్నారు. దక్షిణాది 5 రాష్ట్రాల నుండి మిస్ ఇండియా కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం వహిస్తూ పోటీపడతారన్నారు. విజేతలు జూన్‌లో ముంబాయిలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో పాల్గొంటారన్నారు. అలాగే ఆంధ్రా నుండి ఎంపికైన వీరికి సినీ ప్రముఖ హిరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మోడలింగ్‌లో శిక్షణ అందిస్తారన్నారు. ఎంపికైన ఆంధ్రా అమ్మాయిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తరుపున తమలో ఒక్కరు ఎంపికవుతారని, ఈ ప్రాంతం నుండి వచ్చినతమకి ఆంధ్రా నుండే ఎంపికావడం ఆనందంగా వుందని తెలిపారు.

పోర్టును సందర్శించిన నేపాల్ బృందం

కార్గో రవాణా సౌకర్యాల పరిశీలన - కార్యాలయం ఏర్పాటు పై సమావేశం


ప్రతినిధులతో మాట్లాడుతున్న పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నేపాల్ ప్రభుత్వ ఉన్నతాధి కారుల బృందం శనివారం విశాఖపట్నం పోర్టును సంద ర్శించింది. నేపాల్ ప్రభుత్వ వాణిజ్య శాఖ కార్యదర్శి చంద్ర కుమార్ ఘిమిరే, సంయుక్త కార్యదర్శి రబిశంకర్ సైంజు, కస్టమ్స్ డైరెక్టర్ జనరల్ జగదీష్ రెగ్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజేష్కాజీ శ్రేష్ఠ, తదితరులతో కూడిన బృందానికి పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నేపాల్ కార్గోను విశాఖపట్నం ద్వారా రవాణా చేయడానికి పోర్టులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలను పోర్టు అధికారులు నేపాల్ బృందానికి వివరించారు. విశాఖ పోర్టులో నేపాల్ కార్యాలయం ఏర్పాటు, స్థానిక రవాణా సౌకర్యాలు, భద్రతా పరమైన అంశాలు, కస్టమ్స్ డ్యూటీ, అనుమతులు, వ్యాపార పరమైన అంశాలను విస్తృతంగా చర్చించారు. అనంతరం నేపాల్ వాణిజ్య శాఖ కార్యదర్శి చంద్రకుమార్ ఘిమిరే మాట్లాడుతూ రెండు దేశాల ప్రభుత్వాలు సమన్వయంగా పరస్పర సహకారంతో పనిచేస్తే ఇరు పక్షాలకు లాభదాయ కంగా మంచి వ్యాపారం సాగుతుందని అన్నారు. పోర్టు అధికారుల ఆహ్వానం ఆతిథ్యం పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో పోర్టు పిపిపి ఆపరేటర్ సంస్థల ప్రతినిధులు, కాంకర్, స్టీవ్‌డోర్ ఏజెన్సీ, పోర్టు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

17న ప్రపంచ శాంతి సమావేశం

విశాఖపట్నం, న్యూస్ లీడర్: ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లిబర్టీస్, సోషల్, జస్టిస్ ఆధ్వర్యంలో ఈనెల 17న నగరంలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్స్‌లో ప్రపంచ శాంతి సమావేశం నిర్వహిస్తు న్నట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ జి.విజయ్‌రాజ్, ఆలిండియా చర్చిస్ ప్యాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి అద్దేపల్లి రవిబాబు తెలిపారు.

25న నాట్య కదంబం


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఎ. బి.సి. ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25న సెక్టార్ 5లో గల ఉక్కు నగరం క్లబ్ ఎం.పి.హాల్ లో నాట్య కదంబం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు నిర్వాహకులు డాక్టర్ కే.వి.రమణారావు తెలిపారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళానైపుణ్యతను వెలికితీసేందుకు దేశంలో వివిద రాష్ట్రాలలో సంస్కృతిక, సేవా కార్యక్రమా లను నిర్వహిస్తున్నామన్నారు. 369 నృత్య కళాకారుల తో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు నిర్విరామంగా నృత్యాలు కొనసాగుతాయని వెల్లడించారు. కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. కళాకారులలో ఐక్యతను పెంపొందిస్తూ, కళలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సమావేశంలో పల్లి శ్రీనివాసు నాయుడు, బివిఆర్ మూర్తి, సన్ మూర్తి, ఏడ్వార్డ్, దుర్గా ప్రసాద్, విజయవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


వార్డులో పర్యటించి సమస్యలను అడుగుతున్న ఎమ్మెల్యే వాసపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఎస్సీ వర్గీకరణ అంశా న్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. దక్షిణ నియోజకవర్గం 15 వార్డు పరిధిలో అశోక్‌నగర్ దళితవాడల్లో శనివారం దళిత తేజం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని దళిత నాయకులు వాసుపల్లికి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఈ విషయాన్ని సీఎం దృష్టికి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేస్తానన్నారు. అదేవిధంగా అర్హులైన వారందరికీ ఎస్సీ రుణాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. స్థానికంగా వున్న దళితులంతా లిస్టు తయారుచేసి ఇవ్వాలని కోరారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఎస్సీల సంక్షేమమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, గంట్యాడ శంకరరావు, లక్ష్మీ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల మానవహారం


రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న మత్స్యకారులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్య కారులను తక్షణమే ఎస్టీలో చేర్చేవి ధంగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దానీల కంఠం, కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. రామాటాకీస్ జంక్షన్ దరి శనివారం మానవహారం నిర్వహిం చారు నిరసన తెలియజేశారుజ జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న రిలేనిరహార దీక్ష 46వ రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారుల చేస్తున్న గోడు వినపించడం లేదా అని ప్రశ్నించారు. విద్య, ఉద్యోగ, ఆర్థికంగా వెనకబడిన తమని ఎస్టీలో చేర్చాలని అన్నారు. నిర్విరామంగా దీక్ష కొనసాగి స్తూ ప్రతి రోజు వినూత్న కార్యక్రమాలు చేపడతా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొ ఆర్డినే టర్ మూగి సూర్యనారా యణ, మూగి రాముడు, పులిరాజు, వైసీపీ నాయకులు కోలా గురువులు, గరికిన గౌరీ, బడే యల్లాజీ పాల్గొన్నారు.

టాలెంట్ ఫీయస్టా-2018 పోస్టర్ ఆవిష్కరణ



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: యువతలో సృజనాత్మ కతను ప్రోత్సహించే విధంగా ఇంటర్నేషన్ స్కూల్ ఆఫ్ డిజైన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఐఎన్ఎస్‌డీ సంస్థ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని టాలెంట్ ఫీయస్టా-2018 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇటువంటి కార్యక్రమం తలపెట్టడం ఆనందదాయకమన్నారు. ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ, హెయిర్, బ్యూటీ రంగాల వైపు యువతను ఆకర్షించి, స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించేందుకు అతిపెద్ద ప్రతిభా పురస్కార కార్యక్రమాలు ఏర్పాటుచేసారన్నారు. నిర్వాహకులు టి.హేమసుందర్ మాట్లాడుతూ మే 8 నుంచి 20 వరకు పై రంగాల్లో పోటీలకు ఎడ్మిషన్లు జరుగుతాయని వెల్లడించారు. అనంతరం మే 26న బీచ్‌రోడ్డు సబ్‌మెరైన్ దరి ముఖ్య కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాదంగీర్ సాయి,పాల్గొన్నారు.

బిజినెస్ కోర్సులపై ఎడ్యుకేషన్ ఫెయిర్

శనివారం అడ్మిషన్లు కార్యక్రమం - అంబాసిన్స్ కెరియర్ కౌన్సలర్స్ సంస్థ సీఈఓ శరత్


ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న నిర్వాహకులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో వున్న ప్రముఖ బిజినెస్ విద్యాసంస్థలను ఒకే వేదికపై తీసుకొచ్చి బిజినెస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను నిర్వహిస్తు న్నామని అంబాసిన్స్ కెరియర్ కౌన్స లర్స్ సంస్థ సీఈఓ గరిమెళ్ల శరత్ తెలియజేశారు. నగరంలో గ్రీన్‌పార్కు హోటల్‌లో విద్యార్థులకు బిజినెస్ కోర్సులు, వాటి యొక్క ప్రాముఖ్యత, ఉద్యోగావకాశాలు వంటి అంశాలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. వివిధ సంస్థల ప్రతినిధలు విద్యార్థులకు ఎంబీఏ, పీజీడీ ఎం, బిబీఏ వంటి కోర్సుల పట్ల అవగాహన కల్పించారు. ఈ మేరకు సీఈఓ శరత్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజులు పాటు ఈ ఫెయిర్ నిర్వ హించడం జరుగుతుందని ఆదివారం అడ్మిషన్లు జరుగు తాయని వెల్లడించారు. బిజినెస్ కోర్సులకు మెరుగైన అవకాశాలు వుండటంతో విద్యార్థుల ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని, అలాగే వారికి నాణ్యత గల విద్యను అందించే సంస్థలను వారి ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారిలో ఏ కోర్సులు తీసుకోవాలి, ఎటువంటి సంస్థలో అడ్మిషన్లు పొందాల్లో సులవుగా నిర్ణ యించుకోవాడానికి వీలుంటుం దన్నారు. ఈ కార్యక్ర మంలో మేనేజింగ్ డైరెక్టర్స్ శ్యామ్‌రామ్, అర్జున చౌదరి,పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

బ.ఏకాదశి సా.5:25 వరకు
మూల రా.10:48 వరకు
వర్జ్యం రా.9:00 నుండి 10: 50 వరకు
దు.ము: సా. 4-16 నుండి 5-13 వరకు
రా.కా: సా. 4-22 నుండి 5-59 వరకు

భద్రతకు బీటలు

జమ్మూ కశ్మీర్‌లో బీటలు వారిన భద్రతా వ్యవస్థ పోలీసులను, సైనికులను బలిగొంటోంది. 'పాకిస్తాన్ దురాక్రమిత కశ్మీర్'కూ, మనకు మిగిలి ఉన్న జమ్మూ కశ్మీర్‌కు మధ్య ఏర్పడి ఉన్న 'అధీన రేఖ'- లైన్ ఆఫ్ కంట్రోల్- ఎల్‌ఓసీ- పొడవునా భద్రతాకుడ్యం'లో కన్నాలు పెరుగుతున్నాయి! ఈ కన్నాల గుండా పాకిస్తానీ జిహాదీ బీభత్సకారులు నిరంతరం దూకి వస్తున్నారు. అంతర్గత భద్రతా సౌధం నిండా దేశవిద్రోహులు రహస్య ద్వారాలు ఏర్పాటు చేసుకోగలిగారు. ఇలాంటి రహస్య ద్వారాలు కశ్మీర్ లోయలో నిరంతరం వికృతంగా ఆవిష్కృతం అవుతుండడం కొనసాగుతున్న బీభత్సం.. నవీద్ ఝట్ అబూ హంఝుల్లా అనే పాకిస్తానీ జిహాదీ హంతకుడు మంగళవారం ఇలాంటి రహస్య ద్వారాన్ని తెరచుకొని సురక్షితంగా పారిపోవడం భద్రతా ఛిద్రాలకు సరికొత్త ఉదాహరణ. కడుపునొప్పి సాకుతో శ్రీనగర్‌లోని జైలు నుంచి 'మహారాజా హరిసింగ్ వైద్యశాల'కు చేరగలిగిన నవీద్ అక్కడ నుంచి ఉడాయించడానికి వైద్యశాలలోని చికిత్సార్థులు సహకరించడం భద్రతావ్యవస్థ డొల్లతనానికి ప్రమాణం.. చికిత్సార్థులలో చేరి ఉన్న ఇద్దరు దుండగులు నవీద్ వెంట ఉండిన ఇద్దరు పోలీసులను కాల్చి చంపి, నవీద్‌తో కలసి పారిపోయారు. వైద్యశాల ప్రాంగణంలో నిలిపి ఉంచిన మోటార్ సైకిల్ ఎక్కి ముగ్గురూ పరారీ అయ్యే వరకూ భద్రతా వ్యవస్థ ఉలిక్కిపడలేదు. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా వ్యవస్థ- పోలీసు యంత్రాంగంలో దేశవిద్రోహులు, పాకిస్తానీ జిహాదీలు, వారి సమర్థకులు చేరిపోయి ఉన్నారన్నది దశాబ్దుల వైపరీత్యం! **1990**లో అప్పటి జమ్మూ కశ్మీర్ గవర్నర్ జగ్‌మోహన్ స్వయంగా ఈ దుస్థితిని వివరించడం చరిత్ర. జైలు నుంచి నవీద్‌ను వైద్యశాలకు తరలించిన సమయంలో అతగాడి వెంట కేవలం ఇద్దరు పోలీసు లు మాత్రమే ఉండడం భద్రతా నిర్వాహకుల ఘోరమైన వైఫల్యానికి, క్రూరమైన నిర్లక్ష్యానికి నిదర్శనం. శ్రీనగర్‌లోను, కశ్మీర్ లోయలోను మాత్రమే గాక జమ్మూ ప్రాంతంలో సైతం జిహాదీలు, పాకిస్తానీ బీభత్సకారులు పోలీసు రాణాల మీద, సైనిక స్థావరాల మీద, సైనిక వాహన శ్రేణుల మీద ధైర్యంగా దాడులు చేస్తున్నారు. పోలీసులను, సైనికులను పొట్టన పెట్టుకుంటున్నారు. అందువల్ల కరడుకట్టిన, పేరుమోసిన నవీద్ అనే ఉగ్రవాది వెంట కేవలం ఇద్దరు పోలీసులను పెడితే చాలని నిర్ధారించిన అధికారులది క్రూరమైన నిర్లక్ష్యం. ముస్తాక్ అహమ్మద్, బాబర్ అహమ్మద్ అనే పోలీసులిద్దరూ ఈ నిర్లక్ష్యానికి బలైపోయారు. పాకిస్తాన్‌లోని 'ముల్తాన్'కు చెందిన ఈ నవీద్ 'లష్కర్ ఏ తొయ్యిబా' ముఠావాడు. శోపియా జిల్లాలోను, లోయ ప్రాంతంలోను అనేకమంది పోలీసులను, సైనికులను హత్యచేశాడు, గాయపరిచాడు. **2014**లో పట్టుబడే నాటికే ఈ జిహాదీ ముష్కరుడు 'నరరూప రాక్షసుడి'గా పేరు మోశాడు. ఇలాంటివాడిని ఒకచోట నుంచి మరోచోటకు తరలించే సమయంలో అతడిని విడిపించుకొని వెళ్లడానికి 'లష్కర్'లు ప్రయత్నించగలరన్న అనుమానం పోలీసు అధికారులకు కలగక పోవడం అంతుపట్టని వ్యవహారం! అలాంటి అనుమానం కలిగి ఉండినట్టయితే మరికొందరు పోలీసులను, సైనికులను నవీద్ వెంట పంపి ఉండేవారు. వైద్యశాలలోని 'చికిత్సార్థుల నమోదు గవాక్షం' వద్ద నవీద్ నిలుచుండిన సమయంలో అప్పటికే అక్కడ వేచి ఉండిన దుండగులు కాల్పులు జరిపారు. గుర్తు తెలియని ఇద్దరు 'సాయుధులు' చికిత్సార్థులలో కలసిపోయి అక్కడ నిలబడ్డారు. నవీద్‌ను వైద్యశాలకు తరలించిన సమయంలో వైద్యశాల అధికారులకు పోలీసులు ముందుగానే సమాచారం అందజేసి ఉండాలి. వైద్యశాల ప్రాంగణంలో 'నిఘా' నయనాలు పర్యవేక్షణ జరిపి ఉండాలి. అలా 'నిఘా' నిద్దుర లేచి ఉండినట్టయితే నవీద్ వైద్యశాలకు చేరకముందే తుపాకులు మోసుకొని మోటార్ సైకిల్‌పై వచ్చి ఉండిన ముష్కరులు పట్టుబడి ఉండేవారు. వైద్యశాల ప్రధాన ద్వారం వద్ద ఉన్న 'రక్షకుడు'- సెక్యూరిటీ గార్డు-కాని, 'నమోదు గవాక్షం' వద్ద ఉండిన సిబ్బంది కాని ఈ సాయుధ ముష్కరులను గమనించక పోవడం, పట్టించుకొనక పోవడం అజాగ్రత్తకు మాత్రమే తార్కాణమా? లేక విద్రోహ వ్యూహ విస్తరణకు సాక్ష్యమా!జమ్మూ కశ్మీర్‌లో కొనసాగుతున్న బీభత్సకాండకు ప్రాతిక కారణం **1947** నుంచి కొంత కశ్మీర్ పాకిస్తాన్ అక్రమ అధీనంలో ఉండడం. స్వాతంత్ర్యం వచ్చాక సర్దార్ వల్లభ భాయి పటేల్ ప్రధానమంత్రి అయి ఉండినట్టయితే పాకిస్తాన్ దురాక్రమిత కశ్మీర్- పీఓకే- సమస్య ఏర్పడి ఉండేది కాదని ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం లోక్‌సభలో చెప్పారు. 'పీఓకే' అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వైఫల్యానికి ఫలితం! కానీ ఇప్పుడు సైనికులపై నిరంతరం రాళ్లు వేయిస్తున్నవారు 'పీఓకే' నుంచి రాలేదు. 'లోయ' ప్రాంతంలోనే వీరందరూ పుట్టి పెరిగారు. ఈ జిహాదీ దుండగులను ప్రభుత్వాలు ఎందుకు శిక్షించడం లేదు? పట్టుబడిన వారిని ఎందుకు నిర్బంధం నుంచి విడుదల చేస్తున్నాయి?





భారతీయ సినిమా మాటలు నేర్వక ముందు మూకీ యుగంలోనే తెలుగు గడ్డమీద పుట్టిన ఒక యువ కిశోరం ముంబాయి చేరుకుని స్టార్‌గా ఎదిగి తన కీర్తి బావుటాను ఎగురవేశాడు. అటు మూకీ సినిమాల్లోనూ తర్వాత వచ్చిన టాకీ సినిమా ప్రపంచంలోనూ తనదైన విలక్షణతను చాటుతూ భారతీయ సినీ యవనికపై వెలుగొందిన వాడు పైడి జైరాజ్. ఆరడుగుల ఆజానుబాహుడైన జైరాజ్ అనాటికి అత్యంత వెనుకబడ్డ కరీంనగర్‌లో పుట్టి హైదరాబాద్ నగరంలో చదువుకుని నటనపైన సినిమా రంగంపైన వున్న మక్కువతో ముంబాయి చేరుకుని అంచెలం చెలుగా ఎదిగి భారతీయ సినీ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయాడు. సినమా వికాసానికి తన జీవిత కాలంలో చేసిన సేవలకు గాను **1980** లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమయిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకుని తెలుగుగడ్డ కీర్తిని నలుదిశల వ్యాపింపచేశాడు.

భారతీయ సినీ యవనికపై వెలుగొందిన పైడిరాజ్

సెప్టెంబర్ 28వ తేది 1909వ సంవత్సరం కరీంనగర్‌లో జన్మించిన పైడిపాటి జయరాజ్ ఇండియన్ నైటింగేల్ సరోజిని నాయుడు భర్త ఎం. గోవిందరాజులు నాయుడుకు మేనల్లుడు. బాల్యంలోనే జైరాజ్ కుటుంబం కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్ళి స్థిరపడింది. జైరాజ్‌కు చిన్నప్పటి నుండి నాటకాలంటే ఇష్టం 1913లోనే దాదాసాహెబ్ ఫాల్కే హిందీ సినిమాకు పురుడు పోశాక రంగుల కళ దేశమంతా విస్తరించింది. అందుకే కావచ్చు నిజాం కాలేజ్‌లో చదువుచున్నపుడే సినిమాల్లో హీరోగా చేయాలన్న కోరిక జైరాజ్‌కు కలిగింది. అన్న సుందర రాజ్ తన తమ్ముడు ఇంజనీరై హైదరాబాద్‌లో పనిచేయాలన్న అభిష్టానికి భిన్నంగా సినిమా నటుడు కావాలని నిర్ణయించుకున్నాడు. ఏదో సందర్భంలో సరోజిని నాయుడు జైరాజ్‌ను తన అల్లుడుగా కాకుండా స్వయం కృషితో నీ ప్రతిభ ఏమిటో నీ కాళ్లపై నిలబడి నిరూపించుకోవాలని ఉపదేశించడంతో జైరాజ్ పట్టుదలతో సినీరంగంలో తన ప్రతిభను పరీక్షించుకోవాలని 1928లో ముంబాయి రైలు ఎక్కాడు. ఆరోజుల్లో తెలుగు సినిమా పరిశ్రమ ఇంకా కళ్ళు తెరవలేదు. హిందీ సినిమాల్లో మూకీ ట్రెండ్ నడుస్తుంది. అలాంటి టైమ్‌లోనే అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ముంబాయి వెళ్ళాడు జైరాజ్. ఆరోజుల్లో తెలుగువాళ్ళంతా మద్రాస్ వెళ్లి వేశాలు వెతుక్కుంటుంటే.. జైరాజ్ మాత్రం పది అడుగులు ముందుకు వేసి ముంబాయిలో తొలితరం బాలీవుడ్ నటుడుగా పునాది వేశాడు.

పైడి జైరాజ్ ముంబాయిలో అడుగుపెట్టే సమయానికి అనేక హిందీ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. అప్పటికీ బాలీవుడ్‌లో చాలా కాంపిటీషన్ ఉంది. సంపన్న కుటుంబాలకు చెందిన వారికి మాత్రమే సినిమా అవకాశం దక్కేది. ఆరడుగుల ఎత్తు, ఆకట్టు కునే శరీర సౌష్టవం, ఇతర నటులను తలదన్నే రూపం తో జైరాజ్ పదిమందిలో ప్రత్యేకంగా కనిపించేవాడు. అయినా అవకాశాల కోసం జైరాజ్ ఎదురుచూశాడు. అదే సమయంలో ముంబాయిలో మహావీర్ ఫిలిం కంపెనీలో పనిచేసే తన చిన్ననాటి స్నేహితుడు మావరేర్కర్ అనే నిర్మాత దగ్గరకు తీసుకువెళ్ళి పరిచయం చేశాడు. జైరాజ్ తెలంగాణలో పుట్టడం, హైదరాబాద్‌లో చదువుకోవడం కారణంగా ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో అనర్గలంగా మాట్లాడడంతో పాటు, ఆయన అందానికి శరీర సౌష్టవానికి ముచ్చటపడి మావర్కేర్ తన సినిమాలో అవకాశం ఇవ్వడమే కాక ఆయనే స్వయంగా జైరాజ్‌కు మేకప్ చేయడం ఆయన సినీ జీవితంలో అనుకోని మలుపు. అయితే ఆ సినిమా పూర్తి కాకపోయినప్పటికీ అదే సినిమా దర్శకుడు నాగేంద్ర మజుందార్ తన సొంత చిత్రం జగమ్ గాతి జవాని అనే మూకీ చిత్రంలో జయరాజ్‌కు సహాయ నటుడిగా అవకాశం ఇచ్చారు.

ఆ చిత్రంలోని కథనాయకుడు మాదవ్‌ఖేల్‌కు గుర్రం స్వారీ, యుద్ధం చేయడం రాకపోవడంతో ఆయా సన్నివేశాల్లో ముసుగు వేసుకుని జైరాజ్‌ని నటింపజేశారు. ఆ తర్వాత నాగేంద్ర మజుందార్ నవజీవన ఫిల్మ్‌వారి రస్సేరి రాణి చిత్రంలో జైరాజ్‌ను హీరోగా పరిచయం చేశారు. ది ప్రిజెన్ ఆఫ్ జెండా అనే ఇంగ్లీష్ నవల ఆధారంగా తీసిన ఈ చిత్రంలో జైరాజ్ ప్రక్కన ఫేమస్ హీరోయిన్ మాధురి నటించింది. ఈ చిత్రం అప్పటి మూకీ చిత్రాలలో ఐదు వారాలు నడిచి సంచలనం సృష్టించింది. దాంతో నవజీవన్ ఫిల్మ్స్‌కి జయ్‌రాజ్ మరో నాలుగు సినిమాలు చేశారు. తర్వాత శారద ఫిల్మ్ కంపెనీ ద్వారా జహీరున్నీసా హీరోయిన్‌గా మహాసాగర్ నో మోతి అనే పెద్ద చిత్రంలో హీరోగా చేశారు. అది గొప్ప సక్సెస్ కావడంతో మూకీ చిత్రాల్లో గొప్ప నటులైన దిల్లీ మోరియా, శాంతారాం, జాన్ మార్చ్‌బంట్, పృథ్వీరాజ్ కపూర్‌ల సరసన జైరాజ్ చేరారు. అప్పుడు శారద ఫిల్మ్స్‌కి మరో ఐదు చిత్రాలు చేశారు. అలాగే 1930లో స్పార్కింగ్ యూత్ అనే మూకీ చిత్రంతో పాటు ట్రయాంగిల్ ఆఫ్ లవ్ మాతృభూమి, ఫైట్ ఇన్‌టూ డెత్ చిత్రంలో కథానాయకుడిగా నటించారు.

1931లో మొట్టమొదటి టాకీ చిత్రం ఆలం అరా వచ్చినప్పటికీ స్వయంగా పాడుకోలేకపోవడం వల్ల వెంటనే జైరాజ్‌కు ఛాన్స్ రాలేదు. తర్వాత అదే ఏడాది హిందీ, ఇంగ్లీష్ ద్విభాషా చిత్రం షికారిలో వైద్య సన్యాసి పాత్రను పోషించారు.

1939లో జయ్‌రాజ్ పంజాబీ వనిత సావిత్రిని పెళ్ళాడడం, అంతవరకు నెలకి 300 రూపాయలు ఉన్న జీతం కూడా 600 పెరగడం జరిగింది. 1942లో దిలీప్‌రాజ్ తర్వాత జయతిలక్ కూతుళ్ళు జయశ్రీ, దీప, గీత జన్మించారు.

జైరాజ్ తెరమీదనే కాకుండా తెర వెనక కూడా కీలక పాత్ర పోషించారు. కెమెరా, సెట్, లాబ్ ఎడిటింగ్ నేర్చుకున్నారు. హీరోగా బిజీగా ఉన్న సమయంలోనే దర్శకుడుగా మారాడు. 1945లో దిలీప్ కుమార్ రెండవ సినిమా ప్రతిమను జైరాజ్ డైరెక్టు చేశాడు. 1959లో రాజ్‌ఘడ్, మొహర్ లాంటి సూపర్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆ రెండు సినిమాల్లోనూ తన శిష్యుడు షమ్మీకపూర్‌కు హీరోగా అవకాశమిచ్చారు. అప్పటి టాప్ హీరోలు రాజ్‌కపూర్, షమ్మీకపూర్‌లు జైరాజ్‌ను పాపాజీ అని పిలిచేవారు. 1951లో ప్రసిద్ధ ఆంగ్లకవి టెన్నిసన్ రాసిన ఓ కవిత ఆధారంగా నర్గీస్, భరత్ భూషణ్‌లతో సాగర్ చిత్రాన్ని స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. కానీ ఈ చిత్రం ఫ్లాప్ కావడంతో మళ్లీ సినిమాలు తీయలేదు. ప్రముఖ సంగీత దర్శకుడు నౌషాద్‌ను వెండితెరకు పరిచయం చేసింది కూడా జైరాజ్.

అగస్టు 11వ తేది 2000 సంవత్సరంలో ముంబాయిలో తన 90వ ఏట తుది శ్వాస విడిచిన పైడి జైరాజ్ చలన చిత్ర సీమలో తనదైన శైలితో నటనా చాతుర్యంతో సంచలన విజయాలను సాధించి భారతీయ సినిమా వికాసానికి తన జీవితకాలం కృషి చేశాడు. మూకీ నుంచి టాకీ దాకా జయకేతనాలెగరేసి డెబ్బైఏళ్ళ సినీ చరితకు వారధిగా నిలిచిన తొలితరం నటుడు, దర్శకుడు నిర్మాత పైడి జైరాజ్.

-పొన్నం రవిచంద్ర,
ఫిలిం క్రిటిక్, నంది అవార్డు గ్రహీత
9440077499



జైరాజ్ చేసిన ఒకే ఒక ఫాంటసీ చిత్రం హాతీంతాయి ఒక గొప్ప సినిమా, అందులో షకీలా పై చేసిన పర్వర్ దిగార్ ఎ ఆలమ్ అనే పాట ఎంత పాపులర్ అంటే హైదరాబాద్ నిజామ్ అపాటని 10సార్లు రివైండ్ చేయించుకొని చూసారట. జైరాజ్ హీరోగా చేసిన చివరి చిత్రం 1965లో వచ్చిన కుహీకౌన్ ముజ్జికౌన్, తర్వాత జైరాజ్ కేరక్టర్ ఆర్టిస్ట్‌గా పేరు తెచ్చుకున్నారు. జైరాజ్ తన 70 వసంతాల సినీ ప్రయాణంలో 11 మూకీ సినిమాల్లో నటించి తన సత్తా నిరూపించుకొని 156కు పైగా టాకీ సినిమాల్లో హీరోగా మొత్తం దాదాపుగా 300 సినిమాల్లో పైగా నటించారు. 1931లో ప్రారంభమైన టాకీ యుగంలో ఆయన షికారి ఉర్దు చిత్రంలో హీరోగా టాకీల్లో ప్రవేశించి తర్వాత కాలంలో శాంతారం, పృథ్వీరాజ్‌కపూర్, షమ్మికపూర్‌ల లాంటి హీరోల సరసన మరో పెద్ద హీరోగా పేరు తెచ్చుకున్నారు. నిరుపారాయ్, శశికళ, దేవికారాణి, మీనాకుమారి, మాధురి, షకీలా, శోభనా లాంటి హీరోయిన్‌ల సరసన, కథానాయకుడిగా నటించి అనేక విజయాలను సొంతం చేసుకున్నారు. ఆరడుగుల అందగాడైన 'జైరాజ్' హిందీ చిత్రరంగంలో 1930లో వచ్చిన జగ్‌మతి జవాని చిత్రంతో మొదలైన విజయనగరం పర 1995లో గాడ్ అండ్ గన్ చిత్రం వరకు కొనసాగింది. జైరాజ్ బుల్లితెరపై సైతం కాలుమోపారు. 1990లో ఖూన్ బార్ మాంగ్' అనే టీవీ సీరియల్ నటించారు.

ఆరోగ్యం


వేడుకల వేళ... మెరవచ్చిలా..



కొత్త సంవత్సరం అంటే పార్టీలూ, వేడుకలూ మామూలే. అయితే చలికాలంలో చర్మం నిర్జీవంగా మారుతుంది కాబట్టి అలంకరణ వేసుకోవడం కాస్త ఇబ్బంది. మీ సమస్య కూడా ఇదే అయితే ఇలా చేసి చూడండి.

- చలికాలంలో ఎక్కువ మంది లిక్విడ్ ఫౌండేషన్ వేసుకోవడానికి మొగ్గుచూపుతారు. అయితే క్రీమ్ తరహా ఎంచుకుంటే మంచిది. ముఖ్యంగా పొడి చర్మతత్వం ఉన్నవారు ఈ విషయంలో జాగ్రత్తపడాలి.
- చర్మం తెల్లగా పాలిపోయినట్లు కనబడు తుందని కొంతమంది తరచూ ఏదో ఒకటి రాస్తుంటారు. అలా చేస్తే సమస్య మరింత ఎక్కువవుతుంది. అలాకాకుండా చర్మం పగిలిన చోట నాణ్యమైన మాయిశ్చరైజర్‌ను రాసుకుని ఆ తరువాత అలంకరణ వేసుకోవాలి.
- చలికాలంలో లిప్‌స్టిక్ ఎక్కువగా వాడితే పెదాలు ఇంకా పొడిబారే ప్రమాదం ఉంది. అందుకే సాధ్యమైనంత వరకు కాస్త ముదురు రంగున్న లిప్‌బామ్ వాడండి.
- చర్మం మరీ పొడిగా మారితే ఫౌండేషన్ మీద ఎక్కువగా పౌడర్ అద్దకండి. ఒక వేళ ముక్కూ నుదురు ప్రాంతాల్లో జిడ్డుగా ఉంటుందనిపిస్తే అక్కడ కాస్త పౌడర్ అద్దండి చాలు..!!
- ఈ కాలంలో చర్మాన్ని తేమగా ఉంచేలా చూసుకుని అలంకరణ ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిది.

చరిత్రలో ఫిబ్రవరి 11



1865 : ప్రముఖ హాస్య, వ్యంగ్య, అధిక్షేప రచయిత, పానుగంటి లక్ష్మీ నరసింహారావు జననం.
1917 : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డి జననం.
1922 : సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపివేయాలని బార్డోలీ లో జరిగిన కాంగ్రెసు సమావేశం నిర్ణయించింది.
1942 : పారిశ్రామికవేత్త జమ్నాలాల్ బజాజ్ మరణం.
1968 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భాజపా హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ మరణం.
1969 : అమెరికన్ నటీమణి జెన్నిఫర్ అనిస్టన్ జననం.
1974 : సుప్రసిద్ధ గాయకుడు, సంగీత దర్శకుడు, ఘంటసాల వెంకటేశ్వరరావు మరణం.
1977 : భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణం.
1847 : ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జననం. థామస్ అల్వా ఎడిసన్ (ఫిబ్రవరి 11, 1847 అక్టోబర్ 18, 1931) మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త మరియు వ్యాపారవేత్త. ఆయన 1000 పేటెంట్లకు హక్కు కలిగి ఉన్నాడు. 1889లో పారిస్లో గొప్ప వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. అందులో ప్రదర్శించబడ్డ వస్తువుల్లో తొంభై శాతానికి పైగా థామస్ ఎడిసన్ కు చెందినవే. ఎడిసన్ అమెరికాలోని ఓహియో రాష్ట్రానికి చెందిన మిలన్ అనే ప్రాంతంలో జన్మించి మిషిగాన్ రాష్ట్రంలోని పోర్టుహ్యూరాన్ అనే ప్రదేశంలో పెరిగాడు.
తండ్రి శామ్యూల్ ఆగ్డెన్ ఎడిసన్ జూనియర్ (1804-1896) మరియు తల్లి నాన్సీ మాథ్యూస్ ఎడిసన్ (1810-1871) లకు ఏడవ మరియు చివరి సంతానం.ఇతని కుటుంబం డచ్ మూలాలు కలిగినది.10 ఏళ్ళ వయస్సు నాటికి యీయన సొంతంగా లాబొరేటరీని యేర్పాటు చేసుకున్నాడు. ఆర్థికంగా నిలదొక్కుకోవటం కోసం రైళ్ళలో న్యూస్ పేపర్లు,స్వీట్లు అమ్మేవాడు. అతి చిన్నవయస్సు లోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. 1861 లో సివిల్ వార్ ప్రబలినప్పు డు ఎడిసన్ "గ్రాంట్ ట్రంక్ హెరాల్డ్" అనే ఓ మోస్తరు న్యూస్ పేపర్ నడిపాడు. ఈ సమయంలోనే ఆయనకు ప్రమాద వశాత్తు చెవుడు వచ్చింది. రైల్వే బోగీలోనే లాబొరేటరీ పెట్టి కొన్ని రోజులు ప్రయోగాలు చేశాడు.

దిన ఫలాలు

ఆదివారం -11-2-2018

మేషం: సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. దీర్ఘ కాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

వృషభం: ప్రయాణాలలో కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో ఋణవిముక్తి పొందుతారు. చేపట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేస్తారు.

మిథునం: ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. అధిక శ్రమ మినహా ప్రతిఫలం ఉండదు. జీవితభాగస్వామి నుంచి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు ఉంటాయి.

కర్కాటకం: స్థిరాస్తి వివాదాలకు పరిష్కారం లభిస్తుంది. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాల వల్లే ప్రయోజనం ఉంటుంది. సోదరులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి.

సింహం: స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆర్థిలబ్ధి ఆశించినంతగా ఉంటుంది. నూతన మిత్రుల పరిచయంతో కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

కన్య: బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారం దిశగా సాగుతాయి. కొత్త ఒప్పందాలను కుదురుతాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

తుల: మిత్రుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక వస్తులాభం .

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను కొంత వరకు అధిగమిస్తారు. ఊహించని సమస్యలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగుతారు.సోదరుల నుంచి ధనలాభం ఉంది.

ధనస్సు: ప్రముఖులను కలుసుకుంటారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టులకు లాభదాయకంగా ఉంటుంది.

మకరం: ఋణ విముక్తి పొందుతారు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

కుంభం: చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల నుంచి సహాయసహకారాలు అందుతాయి.

మీనం: చేపట్టిన కార్యక్రమాలలో ఎదురైన జాప్యాన్ని అధిగమిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరులతో ఏర్పడిన విభేధాలు పరిష్కారం కావడంతో ఊరట చెందుతారు.


తిరుమల చరితామృతం

కలికాలంలో మాత్రమే ఇటువంటి ఘటనలు జరుగుతాయి, అంత కు ముందు యుగాల్లో జరగలేదను కోవడానికి లేదు. సాత్త్విక శక్తులకూ అసురశక్తులకూ నిరంతరం నడిచే ఘర్షణ ఇది. దేవద్రోహం అసురశక్తుల ప్రవృత్తి... సాక్షాత్తూ భగవంతుని భార్య భూదేవిని అపహరించిన హిరణ్యాక్షుని గురించి విన్నాం. భగవంతుడుని నమ్మి భక్తి చేసిన కొడుకునే చంపే ప్రయత్నం చేసిన హిరణ్యకశ్యపుని చూశాం. భగవంతుడైన రాముని భార్యను అపహరించిన రావణుని కథ తెలుసు... భగవంతుని యందు ద్వేషం, మాత్సర్యం చూపిన శిశుపాలుని, దుర్యోధనుని, జరాసంధుని చూశాం. ఇలా ఎన్నో సందర్భాలలో భగవంతుణ్ణి నిస్సహాయుడుగానో, లేదా చేతకానివాని లాగానో అర్థం చేసుకునే ప్రమాదం వుంది. అసురులే ఎందుకు? భగవద్భక్తులు కూడా ఈ అసురుల ఆవేశంతో ప్రవర్తిస్తుంటారు. భగవంతుని వక్షస్థలంపై కాలితో తన్నిన భృగు ఋషిని చూశాం కదా! ఇలాంటివి ఎన్నైనా చెప్పవచ్చు. చివరికి ఏమైందో ముఖ్యం. అది భగవంతుని చేతకాని తనమూ కాదు, శక్తిలోపమూ కాదు.

ఆయన సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు. వీరందరి చేతా వారివారి కర్మఫలానుసారం ఆయా కర్మలు చేయించేది ఆయనే. ఇవన్నీ అసురమోహనార్థం భగవంతుడు చేసే లీలలు-భగవంతుడిని చేతకాని వాడని, అసమర్థుడని, తన దబ్బే తాను కాపడుకోలేనివాడని, తన సంస్థానంలోనే అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నా అరికట్టలేనివాడని.. తామసులు, అసురులు భావించి వారి సాధన చేసి అంధతమస్సుకు వెళ్లటానికి ఇవన్నీ జరుగుతున్నప్పుడు చూసి బాధ పడటం సాత్త్వికుల లక్షణం. ఆయా కాలాల్లో అటువంటి వ్యథకు లోనుకావడం వారి ప్రారబ్ధం..

అలా శాస్త్రం కొంచెం అర్థం చేసుకొని భగవంతుని లీలలను శాస్త్ర సమన్వయం చేసుకొని, ఎందుకు జరుగుతోందో, తెలుసుకొని భగవంతుని లీలలుగా గుర్తించకపోతే, భగవంతుని విపరీతంగా అర్థం చేసుకొన్నట్లే

శాస్త్ర జ్ఞానంతో అర్థం చేసుకోవాలి



అంధతమస్సు అనే నరకానికి వెళ్లటానికి సిద్ధమవుతున్నట్లే తస్మాత్ జాగ్రత్త! తిరుమలలో ఈనాటి పరిస్థితులు కూడా శాస్త్ర జ్ఞానంతో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే పెద్ద ఇబ్బందులుండవు. అలా అని, వ్యక్తిగత లోపాలనూ, వ్యవస్థాగత లోపాలను, ఎత్తి చూపకూడదని కాదు..ఏ భక్తునికి ఇబ్బంది కల్గినా, అన్యాయం జరిగినా, అది వారి ప్రారబ్ధమని సర్దిచెప్పి సమర్థించుకోవాలని నా ఉద్దేశం కాదు. ఆ భక్తుని ప్రారబ్ధం వల్ల జరిగినా, చేసిన వాడికి, వాడిపై వారికి భక్తునికి ఇబ్బంది కల్గించిన దాని ఫలితం రాకపోదు. దూర్వాసుడంతటివాడికే భక్తుడైన ఇబ్బంది కల్గించిన దాని ఫలితం రాకపోదు. దూర్వాసుడంతటివాడికే భక్తుడైన అంబరీషుని పట్ల ద్రోహం తలపెడితే ఏం జరిగిందో చూశాం కదా! దేవస్థానం పాలకవర్గం, అధికారులూ, సిబ్బంది, వారి విధులు, భక్తుల సేవగా చేయాలి. చేసేట్లు వ్యవస్థను సరిదిద్దాలి. భక్తులు కూడా, దేవస్థానం వారి ఇబ్బందులు తెలుసుకోవాలి. రోజు 40 లేదా 45 వేల మందికైతే లోపలి దాకా అంటే, కులశేఖరపడి దాగా తీసుకువెళ్లి, కొంత ఇబ్బందితో దర్శనం చేయించవచ్చు. అదే 70వేలో, 80వేలో వస్తే.. లఘుదర్శనంతో తృప్తి పడాల్సిందే. లేదా రోజుకి 40వేలకు మించి కొండకు వచ్చే ప్రసక్తిలేకుండా (ముందుగా ఏర్పాట్లు చేసి) కొండకు దర్శనానికి అనుమతి వున్నవాళ్లనే పంపి, వచ్చినవారందరికీ, తృప్తిగా దర్శనం చయించవచ్చు.

11న పూర్వ విద్యార్థుల 30 వసంతాల వేడుక

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక గవరపాలెం జీవీఎంసీ చినహైస్కూల్‌లో విద్యనభ్యసించిన 1987-88 పదో తరగతి పూర్వ విద్యార్థులు 30 వసంతాలు పూర్తయిన సందర్భంగా వేడుకలను ఆదివారం బొజ్జన్నకొండ వద్ద ఘనంగా నిర్వహించనున్నామని దాడి జయవీర్ తెలిపారు. 2010వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు తొమ్మిది ఆత్మీయుల సమావేశం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఉదయం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, విద్య, ఉద్యోగ అవగాహన సదస్సు, సన్మాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పూర్వ విద్యార్థులందరూ కుటుంబసమేతంగా పాల్గొనాలని జయవీర్ కోరారు. ఈ కార్యక్రమంలో కర్రి మహేష్, వేలం సూకరాజు, కర్రి అప్పారావు, బొద్దేడ గణేష్, శరగడం ఉదయ్, కర్రి ఆదికృష్ణారావు, మోటూరు నాగేశ్వరరావులు ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు.

సంతలో సమస్యల తిష్ట



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: తుమ్మపాల పంచాయతీలో ప్రతి శనివారం నిర్వహించే వారపుసంత పరిస్థితులు చాలా అధ్వానంగా ఉంది. వేలల్లో ఆదాయం వస్తున్నప్పటికీ వీటికి సదుపాయాలు సమకూర్చడంలో నిర్వాహకులు దృష్టి సారించడంలో విఫలం చెందారు. ఆరుబయట వ్యాపారాలు చేయడం, ప్రధాన రహదారిపైనే కాయగూరలు, పశువులు అమ్మకాలు చేయడంతో రాకపోకలు సాగిం చే ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పాదచారులు రోడ్లను దాటాలంటే భయమేసే టంత పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడో దూరం నుంచి వ్యాపారాలు చేసుకునేందుకు ఇక్కడకు వస్తున్నా ఇక్కడ వ్యాపారులకు సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలమైతే మరింత దారుణంగా ఉంటుందని వ్యాపారం చేయాలంటే నరకం చూడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు ఈ వారపు సంతే ముఖ్యమని ఇక్కడే కావాల్సిన సరుకులు కొనుగోలు చేసుకొని వెళ్తుంటారని అయినా నిర్వాహకులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు.

కష్టానికి తగ్గ ప్రతిఫలం లేదు



ఎంతో కాయకష్టం చేసి ఎండనక, వానననకా పండించిన పంటను ఇక్కడ అమ్మకానికి తీసుకువస్తే సరైన సదుపాయాలు లేకపోవడం, వ్యాపారాలు లేకపోవడం వలన గిట్టుబాటు రాకపోవడంతో వచ్చిన ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరుబయట వ్యాపారాలు చేయడం వలన అవి వాడిపోతున్నాయి. మాలాంటి వారి కష్టాలను పట్టించుకోవాలి.

దమ్మూరి రాజులమ్మ,
కాయగూరల వ్యాపారి

పశువుల షెడ్డు, మంచినీటి బోరును ఏర్పాటు చేయాలి



గత 15 సంవత్సరాల నుంచి ఈ సంతకు వ్యాపారం చేసుకునేందుకు వస్తున్నాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒకేలా ఉంది. మంచినీటి బోరు వినియోగంలోకి తేవాలి. పశువులు అమ్మకాలు రోడ్డుపైనే చేయడం వలన ప్రమాదాలకు గురవుతున్నాం. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థలం కేటాయించి షెడ్లు ఏర్పాటు చేయాలి.

ప్రగడ నాగేశ్వరరావు,
వ్యాపారి

పన్ను చెల్లింపునకు శ్రద్ధ చూపాలి



అవగాహన సదస్సులో అధికారులు

గాజువాక : న్యూస్‌లీడర్
దేశాభివృద్ధికి వ్యాపారస్తులు, ప్రజలు చెల్లిస్తున్న ఆదాయపు పన్ను ప్రధాన భూమిక పోషిస్తుందని ప్రిన్సిపల్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ అధికారి సిహెచ్ ఓం కారేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గాజువాక వర్తక సంఘం ఆధ్వర్యంలో బిసిరోడ్డు అరుణ చినఅప్పారావు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పన్ను చెల్లింపుపై అవగాహనా సదస్సులో పాల్గొన్న నేతలు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమాని అధ్యక్షత వహించిన గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు మాట్లాడుతూ గాజువాక వర్తక సంఘం అధ్వర్యంలో పన్ను చెల్లిపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామాలకు తావిస్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పన్ను చెల్లింపు విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఓంకారేశ్వర్, విశిష్ట అతిదులుగా విచ్చేసిన యం కె శేత తదితర అదికారులు మాట్లాడుతూ వ్యాపారం రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ప్రభుత్వాలకు పన్ను చెల్లింపులపై పూర్తి స్థాయిలో ముందుకు రావాలని తెలిపారు. చట్టప్రకారంగా ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు సకాలంలో కట్టి ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. పన్ను చెల్లింపులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన గాజువాక మార్చంట్స్ అసోషియేషన్ అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు, సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపి ఎస్ నాగేశ్వరరావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, పూసర్ల వెంకటేశ్వరరావు, శ్రీహరిపురం, పెదగంట్యాడ వర్తక సంఘం సభ్యులు, గాజువాక వ్యాపారస్తులు బంగారు, వెండి వ్యాపారస్తులు, ఆడిటర్ నిరంజన్ పాల్గొన్నారు.

ఉక్కు పరీక్షలు ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించాలి

మాజీ శాసనసభ్యులు చింతలపూడి



ఉక్కు సిఎండికి వినతిపత్రాన్ని అందిస్తున్న చింతలపూడి

గాజువాక : న్యూస్‌లీడర్
విశాఖ ఉక్కు కర్మాగారం నిమిత్తం విలువైన భూము లిచ్చిన నిర్వాసితులకు ఉక్కు జెటి, ఫీల్డ్ అసిస్టేంట్ పరిక్షలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం వారికి పూర్తి స్థాయిలో అన్యాయం జరిగే ప్రమాధాలు ఉన్నాయని మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య ఉక్కు సిఎండి పి మధుసూధన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ప్రధానంగా ఉక్కు నిర్వాసితులకు అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్ పరిక్షా విధానం వల్ల నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఉక్కులో ఉద్యోగాలకు నిర్వాసితులకు ఎటువంటి పరిక్షలు నిర్వహించకుండా ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. ఉక్కు పరిశ్రమ కొరకు భూము లిచ్చిన నిర్వాసతులకు, భయటవారికీ ఓకేవిధానం ద్వారా పరిక్షలు నిర్వహించడం నిర్వాసితుల హక్కులను కాలరాయడమేనని తెలిపారు. ఉక్కు కర్మాగారం ఏర్పాడి 30 ఏళ్ళు దాటుతున్నా ఇంకా నిర్వాసితులకు న్యాయం జరగక పోవడం దారుణమని తెలిపారు. తక్షణమే నిర్వాసితులకు ఎటువంటి పరిక్షలు నిర్వహించకుండా శాశ్వత ఉపాధిని కల్పించాలని వినతి పత్రంలో పొందుపర్చారు. ఈ సందర్భంగా చింతలపూడి మాట్లాడుతూ సానుకూలంగా ఉక్కు సియండి విన్నారని నిర్వాసితుల సమస్యలపై ఉక్కు యాజమాన్యానికి తెలియ జేయనున్నట్లు సిఎండి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి యువసేన అధ్యక్షులు పోలీస్ నాయుడు, నిర్వాసిత నాయకుడు టి శ్రీనాధ్, బొడ్డ గోవింద్, బొంతు అప్పారావు, అప్పలరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

త్వరలోనే శంకరం గృహాల కేటాయింపు



అధికారులతో కలిసి పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పీలా

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్ లీడర్: శంకరం హౌసింగ్ ప్రాజెక్టులో తొమ్మిది కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం ఉదయం శంకరం హౌసింగ్‌కాలనీలో జరుగుతున్న పనులను పర్యవేక్షిం చేందుకు అధికారులు, నాయకులతో కలిసి ఆయన అక్కడకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ మొత్తం 744 ఇళ్ళు నిర్మాణం జరిగిందని, వాటి కేటాయిం పునకు గాను అర్హులైన వారందరినీ గుర్తిం చామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సమ యంలో ఆయన చేతుల మీదుగా ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. దీన్‌దయాళ్ పథకంలో ఇక్కడ 744 ఇళ్లకు విద్యుత్‌మీటర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆర్‌ఈసీఎస్ ఎండీని ఆదేశించారు. ఈ ప్రాంత ఆర్‌ఈసీఎస్ వినియోగ దారులకు మెరుగైన సరఫరా కల్పించేందుకు శంకరం గ్రామం దగ్గరలో ఆర్‌ఈసీఎస్ సెక్షన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. లబ్ధిదారులకు అందజేయగా మిగిలిన ఇళ్లను రేబాక, శంకరం గ్రామాలకు చెందిన అర్హులకు అందందజేయనున్నామని ఎమ్మెల్యే పీలా అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ఈఈ భీమిశెట్టి శ్రీనివాసరావు, డీఈ అళ్ల శ్రీనివాసరావు, ఏఈ సూర్యప్రకాష్, తెలుగుదేశం నాయకులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, తాకాశి ఉమామహేశ్వరరావు (బాబు), పలకా సత్యనారాయణ, గుత్తా ప్రభాకర్‌చౌదరి, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

11న గ్యాస్ట్రిక్, లివర్ వ్యాధులపై అవగాహన

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గ్యాస్ట్రిక్, లివర్ వ్యాధులపై ఆదివారం ఉదయం విశాఖ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరుగుతుందని అధ్యక్షుడు వి.సత్యనారాయణ, కోశాధికారి బుద్ద సోమేశ్వరరావులు తెలిపారు. బీఆర్టీ కాలనీలో జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమాన్ని వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ ప్రజలందరూ పాల్గొవాలని వీరు కోరారు.

ధర్మరాజుకు సీఎం సహాయనిధి అందజేత



సీఎం సహాయనిధిని అందజేస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
సత్యనారాయణపురం పంచాయతీ మూలపేట గ్రామానికి చెందిన బోరా ధర్మరాజు కు సీఎం సహాయ నిధి నుంచి లక్షా 50వేల రూపాయల మంజూరైన చెక్కును కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి నుంచి ఎనిమిది కోట్ల రూపాయల పైబడి సహకారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ధర్మరాజు కుటుంబానికి కావాల్సిన ఎటువంటి సహకారం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్, సత్యనారాయణమూర్తి స్వామిదేవస్థానం డైరెక్టర్ తాడి శ్రీరాములు, సిరసపల్లి సన్యాసిరావు, కరణం వెంకటరావు, శానాపతి నర్సింహమూర్తి, పాము ఈశ్వరరావు, సూర్యనారాయణ, రేఖా రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మెగా లే అవుట్‌లో అందరికీ ఇళ్లు: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
సత్యనారాయణపురం మెగా లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లను అనకాపల్లి పట్టణవాసులకే కాకుండా కొత్తూరు, తుమ్మపాల, పిసినికాడ, కశింకోట గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కూడా ఇళ్లను అందజేయడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని సత్యనారాయణపురంలో ఉన్న శ్రీ హేమగిరి రమా లక్ష్మీ సమేత సత్యనారాయణస్వామి కొండపై శుక్రవారం అనకాపల్లి మండలస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ఈ నాలుగేళ్లల్లో చేయడం జరిగిందని ఈ ఏడాది గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మిగిలి ఉన్న రోడ్లు, డ్రైనేజిలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది జిల్లాలోనే అనకాపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడంలో ముందున్నామన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా రాష్ట్రస్థాయిలో ముందంజంలో ఉండేందుకు సర్పంచ్‌లంతా సహకరించాలని ఆయన కోరారు. అత్యధిక అభివృద్ధి పనులను చేపట్టిన ఆ గ్రామ సర్పంచ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వేసవి నాటికి గ్రామాల్లో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బిరోడ్లు ను ఈ ఏడాది త్వరతగతిన పూర్తి చేయాలని ఆ శాఖకు చెందిన అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా 50 లక్షల రూపా యల నిధులను మంజూరు చేయిస్తానని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బి.వి.రమణ, డీఈలు కుసుమ భాస్కర్, ఆనంద్, దుర్గాప్ర సాద్, వెంకటరావు, అప్పలనాయుడు, ఎంఈవో దివాకర్, హౌసింగ్ డీఈ ధనుంజయరావు, ఆలయ ఛైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు, గంగు పాం నాగేశ్వరరావు, మండల వైస్ ఎంపీపీ గొర్లి అప్పల రాజు, పొల్నాటి అప్పారావు, మండల టీడీపీ అధ్యక్షుడు పచ్చికూర రాము, సర్పంచ్‌లు చదరం మహాలక్ష్మి నాయుడు, మేడిశెట్టి రాధా సూకరాజు, సర్పంచ్ కరణం కృష్ణ, ప్రేమ అర్జున్, రేఖా రమణమూర్తి, దీకటి రాంబా బు, ఎంపీటీసీలు సలాది చంద్రావతి, మళ్ల శ్రీనివా సరావు, అక్కిరెడ్డి రమణబాబు పాల్గొన్నారు.

పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదు....

వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యమని పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సత్యదేవుని ఆలయ ప్రాంగణంలో పార్టీ నేతలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సత్యదేవుని సాక్షిగా ఆయన సన్నిధిలో చెబుతున్నాం. ఇంతవరకు జరిగినవన్నీ పార్టీ కోసం వదిలిపెడుతున్నాం. ఇకపై ఎవరూ క్రమశిక్షణను అతిక్రమించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పార్టీ నేతలను, తెలుగుదేశంపార్టీకు నష్టం కలిగేటట్లు ఆరోపణలు చేయడం సాంప్రదాయం కాదన్నారు. ఇష్టం లేని వారు స్వచ్ఛందంగా పార్టీలోంచి బయటకు వెళ్లిపోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన బాధ్య తలను సక్రమంగా నిర్వహించకుంటే కొత్త వ్యక్తులు పు ట్టుకొస్తారని హెచ్చరించారు. గత ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయానికి తన విజయానికి కష్టపడి పని చేశారని ఎవరెన్ని మాటలు అనినా చూస్తూ సహించా నని ఆయన అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారని వారి రుణం తీర్చుకోవడానికి రేయింబ వళ్లు శ్రమిస్తూ కోట్లాది రూపాయల నిధులను తీసుకు వచ్చి పనులు చేస్తున్నానని ఎమ్మెల్యే పీలా అన్నారు.

అమ్మవారి సారె ఊరేగింపు



మరిడిమాంబ అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన పిండివంటలు



పురవీధుల్లో సారెను ఊరేగిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని విజయరామరాజుపేటలో వేంచేసిన మరిడిమాంబ అమ్మవారి సారె మహోత్సవం ఘనంగా జరిగింది. ఆయా వీధుల్లో మహిళలంతా వివిధ రకాల పిండివంటలు తయారుచేసి తొలిత ఆలయానికి తీసుకు వచ్చారు. అక్కడ నుంచి ప్రారంభమైన ఊరేగింపు విజయరామరాజుపేట, మిరియాలకాలనీ, గాంధీనగరం మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ నెల 15న మరిడిమాంబ అమ్మవారి ఉత్సవం నేపథ్యంలో ఉత్సవ కమిటీ ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించింది.

అపార్ట్‌మెంట్‌వాసులు అర్గానిక్ కంపోస్ట్ యంత్రాలను వినియోగించాలి: కమిషనర్ హరినారాయణ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
అపార్ట్‌మెంట్స్‌వాసులు, బార్, హోటల్స్, రెస్టారెంట్స్ నిర్వహకులు తప్పకుండా కంపోస్ట్ యంత్రాలను విని యోగించాలని జీవిఎంసి కమిషనర్ హరినారాయణ పేర్కొన్నారు. ఈమేరకు జీవిఎంసి 39 వ వార్డు మాధవ ధార ప్రాంతంలో ఆయన పర్యటించారు. మాధవధార ప్రాంతంలో ఉన్న లేండ్ సామ్ గ్రీన్ అపార్ట్‌మెంట్, సమీపంలో ఉన్న న్యూ సాయిరామ్‌పార్లర్‌లో నిర్వహ కులు ఏర్పాటు చేసిన కంపోస్ట్ యంత్రాలను పరిశీ లించిన ఆయన ఈసందర్బంగా వారిని అభినందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ ఇంట్లో వాడే తడి చెత్తను ఎరువులుగా మార్చేందుకు అర్గానిక్ కంపోస్ట్ యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంట్లో వాడిన తడి చెత్తను అర్గానిక్ కంపోస్ట్ యం త్రంలో తగిన మోతాదులో బయో ఇనోక్లామ్ వేసిన తరువాత తడి చెత్త కొద్ది సేపటికి ఎరువుగా మారు తుందన్నారు. అలా తయారైన ఎరువును గార్డెన్లో మొక్క లకు ఉపయోగించవచ్చున్నారు. లేని పక్షంలో ఆ ఎరువును జివిఎంసి కేజి 3 రూపాయలకు కొనుగోలు చేస్తుంద న్నారు. కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఒ డాక్టర్ హేమంత్, జివిఎంసి జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి, ఎ.ఎం.హెచ్.ఒ మురళీ మోహన్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

టీడీపీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

ఆంధ్రుల ఆకాంక్షలను అపహాస్యం చేసిన బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు ఎ.బాలకృష్ణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
వామపక్ష పార్టీలు ఇచ్చిన బంద్‌కు రాష్ట్ర వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారని సీపీఎం జిల్లా కార్యవర్గసభులు ఎ.బాలకృష్ణ అన్నారు. ఈ బంద్ ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిబింబమని దీనిని గుర్తించి బడ్జెట్‌లో గత నాలుగేళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది విభజన హామీలు అమలు చేయాల్సింది పోయి బీజేపీ కేంద్రమంత్రులు, ప్రధాని అపహాస్యం చేయడం భావ్యం కాదని ఆయన అన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన బంద్‌ను బీజేపీ నాయకులు తప్పించుకునేందుకు కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేయడానికి సాక్ష్యాత్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ పూనుకోవడం బీజేపీ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశంపార్టీ కళ్లు తెరిచి కేంద్రంలో ఉన్న మంత్రులను రాజీనామా చేయించాలని ఆయన అన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని కాపాడుతామని పుట్టిన తెలుగుదేశం నేడు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని బీజేపీ పాలకులకు తాకట్టుపెట్టి దేహీ అని అడుక్కోవడం మానుకోవాలని ఆయన అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ, బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బాలకృష్ణ అన్నారు.

డైట్‌లో అవగాహనా సదస్సు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంబీఏ మొదటి, రెండవ సంవత్సరాల విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని ముఖ్యంగా హెచ్‌ఆర్, ఫైనాన్స్ విద్యార్థులు తమ యొక్క స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని అవి వారి ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి.బి. రామ్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు బి.క్లబ్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నామని ఈ యాక్టివిటీస్ భవిష్యత్తులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తోడ్పడతాయని ముఖ్యంగా రూరల్ విద్యార్థులు కమ్యూనికేషన్ డెవలప్ చేసుకొని నేటి ప్రపంచంతో ఎలా పోటీపడాలో, ఉద్యోగ అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.లావణ్యకుమార్, ఫౌండర్ డైరెక్టర్ స్మార్ట్‌స్టెప్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ ఈశ్వరరావు, ఎంబీఏ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
66వ వార్డు పద్మనాభనగర్ కొండ ప్రాంతంలో ఉన్న హరిజన వెంకటాపురం హైస్కూల్‌లో ఉన్న విద్యార్థులకు పద్మనాభనగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు చేతులమీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి సంఘ సభ్యులు కృషి చేయడం జరుగుతుందని ఈ ప్రాంతంలో హైస్కూల్ ఏర్పాటుకు సంఘ కృషి చేసిందన్నారు. అలాగే హైస్కూల్ అభివృద్ధిలో కూడా భాగస్వాములయింది. స్థానిక గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అలాగే నేడు పద్మనాభనగర్‌లో "తీర్థ మహోత్సవంలో"ను పురస్కంరించుకొని పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారంను అందించడం జరుగుతుంద న్నారు. సంఘం సభ్యులు వళ్లూరి జగదీష్ చంద్రశేఖర్, కార్యదర్శి సాలాపు మారయ్య (డాక్‌యార్డ్ యూనియన్ నాయకులు), కంచిపాటి వెంకటరమణ, కొల్లిపాక వెంకటరమణ, దుద్దుదపూడి కిరణ్‌ల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కంచిపాటి నాగరాజు, కంపర కనకరాజు, కంపర అప్పారావులు తదితరులతోపాటు హెచ్ఎం పి ఉషారాణి, పీడీ లక్ష్మి, సీతాలక్ష్మి, కె అప్పారావు, పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

82వ శివరాత్రి మహోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తిప్పల చిన అప్పారావు

గాజువాక : న్యూస్‌లీడర్
ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాత గాజువాక శాఖ ఆధ్వర్యంలో మహా శివరాత్రి 82వ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక వర్తక సంఘం అద్యక్షులు తిప్పల చినఅప్పారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శివ జయంతి పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటికి కనిపించే జగత్తు అంతా లింగం నందే ఇమిడి ఉందని తెలిపారు. శివనామస్మరణ తోనే జగత్తు అంతా జీవకోటిని సంతరించుకొందని తెలిపారు. లింగం మూలంలో బ్రహ్మ, మధ్యన మహా విష్ణువు, ఉపరితలాన పరమశివుడు కొలువై ఉంటారని తెలిపారు. మహిమాన్విత మహా శివలింగం దర్శనం చేసుకున్న భక్తులకు పుణ్య ఫలదాయకమని చినఅప్పారావు తెలిపారు. త్రిమూర్తుల ఎకరూపమే మహా శివలింగమని తెలిపారు. పాతగాజువాక బ్రహ్మకుమారీస్ శాఖలో శివజయంతి ఉత్సవాలు ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ శివనామాన్ని జపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బికె సోమేశ్వరి, బికె మమత, బికె విజయలక్ష్మి, రామారావు, నాయుడు, పాలరమణ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు దక్కించుకున్న డీసీఐ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
ముంబైలో గల నేవీ స్థలాలకు సంబంధించిన డ్రెడ్జింగ్ నిమిత్తం జరిగిన వేలాన్ని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దక్కించుకుంది. రూ. 30.76కోట్ల అతి తక్కువ బిడ్ వేసి కాంట్రాక్టును సొంతం చేసుకుంది. ఈ కాంట్రాక్టు కాలపరిమితి ఏడాది పాటు ఉంటుంది.

క్రికెట్ విజేత పోలీస్ జట్టు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
జీవీఎంసీ, సిటీ పోలీసు క్రికెట్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సిటీ పోలీస్‌టీం విజయం సాధించింది. జీవీఎంసీ ఆటగాళ్ల 18.3 ఓవర్లలో 119 పరుగులు చేసి 10వికెట్లు కోల్పోయారు. పోలీసు జట్టు ఆటగాళు 14ఓవర్లలోనే 2వికెట్ల నష్టంతో 120పరుగులు సాధించి విజయం దక్కించుకున్నారు. ఈ జట్టుకు చెందిన వి.త్రినాద్ మూడు ఫోర్లు, మూడు సిక్సలతో 58పరుగులు సాధించి జట్టు విజయానికి దోహదపడ్డాడు. జట్టు కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన ఈయన పెందుర్తి పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు.

వైజాగ్ స్టడీ సర్కిల్ వార్షికోత్సవం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
వైజాగ్ స్టడీ సర్కిల్ వార్షికోత్సవాన్ని నగరంలోని పార్క్ హెటల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 20ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 120మంది ఉద్యోగులు హాజరయ్యారు. వైజాగ్ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హెచ్‌పీసీఎల్ కార్పొరేట్ ఆఫీసు ప్రతినిధి దుర్గదాస్ ముఖర్జీ బృందం ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది.అలాగే కార్యక్రమాల ముగింపు రోజైన శనివారం చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ శైలేంద్ర, సెంట్రల్ విలేజ్ కమిషనర్ డైరెక్టర్ జె.వినోద్ కుమార్‌తో సభకు హాజరైన ఉద్యోగులు నేరుగా మాట్లాడే అవకాశం కల్పించారు. పోర్టు ట్రస్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ టీవీఎస్ శ్రీనివాస్, హెచ్‌ఎస్‌ఎల్ డీవీఓ పి.విజయకుమార్ నేతృత్వంలో ప్రస్తుతం వైజాగ్ స్టడీ సర్కిల్ నిర్వహితమవుతోంది.

ముగిసిన యూత్ ఎక్ఛేంజ్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, యువజన సర్వీసుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన అంతర్ జిల్లా యూత్ ఎక్ఛేంజ్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చిత్తూరు, కర్నూలు జిల్లాలకు చెందిన సుమారు వంద మంది యువకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ జిల్లాలో గల గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, కళలపై వారు మూడు రోజుల పాటు అధ్యయనం సాగించారు. అలాగే విశాఖ జిల్లాకు చెందిన యువత ఈ నెల 15వ తేదీన చిత్తూరు,కర్నూలు జిల్లాలో పర్యటించి అక్కడి సాంప్రదాయాలను తెలుసుకోనున్నారు.

ఘనంగా విజ్ఞాన్ స్కూల్ వార్షికోత్సవం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
దువ్వాడలో గల విజ్ఞాన్ స్టీల్ సిటీ స్కూల్ 15వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ ఇ.ఎ.ఎస్.శర్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని సంపాదించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.మాధవి, సీఈఓ కె.పవన్‌కృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌చల్లా నరసింహం, ప్రొ॥ ఎ.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ నుంచి శ్రీ శైలం పుణ్యక్షేత్రానికి ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రీజనల్ మేనేజర్ సుదేశ్ కుమార్ తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ కావాలనుకునే వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఎస్‌ఆర్టీసీఆన్‌లైన్.కమ్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చున్నారు. ఇతర వివరాల కోసం 9959225602నెంబరులో సంప్రదించవచ్చున్నారు.

11న ప్రత్యేక ఓటు నమోదు క్యాంపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం బూత్ స్థాయి అధికారులు అన్ని పోలింగు కేంద్రాలలో అందుబాటులో వుంటారని ఓటర్లు నమోదు అధికారి ఏడిసిన (పరిపాలన) జి.వి.వి.ఎస్.ఎస్ మూర్తి ఒక పత్రికటనలో తెలిపారు . ఫిబ్రవరి 1 నుండి 14వ తేదీ వరకు ఓటర్ల జాబితాలతో ఇంటింటికి వెళ్లి ఓటర్ల సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సదరు సర్వేలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. 21 సంవత్సరాలు నిండి, ఇంతవరకు ఓటు హక్కు లేనట్లయిన అనెగ్జర్--3 డిక్లరేషన్ చేసివ్వాలని తెలిపారు. నిర్దేశించిన సమయంలో తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

అలరించిన ఘంటసాల గానోత్సవాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
అమరగాయకుడు ఘంటసాల 44వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అమ్మాజమ్మ సూర్యప్రకాశరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రేమసమాజం ఆడిటోరియంలో 3 రోజుల ఘంటసాల గానోత్సవాల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గాయకులు బి.ఫణిభూషణ్ పాడిన 'తిరుమల మందిరసుందర', ఆనంద రావు-ఇందిరాసాహిని పాడిన 'కలల అలలపై', ఎ.డి.సి.పి. ఖాన్, రత్నకుమారి పాడిన 'నన్ను వదలి నీవు పోలేవులే', రమేష్-సూర్యప్రభ పాడిన 'వగలాడి వయ్యారం', కందర్పరాధ- జేజినారాయణ పాడిన 'లేలేలే నారాజా' వంటి గీతాలతో ప్రేక్షకులను ఓలలాడించారు. ముందుగా ప్రముఖ లలితగీతాల రచయిత కొసనా, ప్రముఖ వ్యాపారవేత్త నందిక శ్రీనివాసరెడ్డి హాజరై ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది ఎస్.ఎన్.కె.మహంతి మాట్లాడుతూ ఘంటసాల గీతాలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. సి.ఐ.డి. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ఘంటసాల పాడిన భగవద్గీత గ్రంథకావ్యం చిరస్మరణీయంగా వుంటుందన్నారు. కార్యక్రమంలో ఎ.డి.సి.పి. మహమ్మద్ ఖాన్, కళాసంస్థల ప్రతినిధులు సుసర్ల శేషమణి, బొమ్మిడి సత్యనారాయణ, చింతా ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



రోజరీ స్కూల్ స్పోర్ట్స్ మీట్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
రోజరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 37వ స్పోర్ట్స్ మీట్ ఎవిఎన్ రాజా కాలేజి గ్రౌండ్స్‌లో జరిగింది. స్కూల్ విద్యార్థులకు రన్నింగ్, ఖోఖో, వాలీబాల్ తదితర ఆటల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఏపీయూఎస్‌ఎంఎ అధ్యక్షులు ఎం.వి. రావు, వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ వి. సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యలమర్తి డైట్ కాలేజి ప్రిన్సిపల్ వి. కళావతి, నీటిపారుదల శాఖ ఏఈఈ జి.రామలక్ష్మణ్‌చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్హులందరికీ ఓటు నమోదు చేయాలి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
18సంవత్సరాలు నిండిన అర్హులందరికీ ఓటు నమోదు చేయాలని ఓటర్ రోల్ పరిశీలకులు ఎస్.ఎస్.రావత్ అన్నారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతలకు తప్పులు లేని ఓటరు జాబితా అవసరమన్నారు.
ఓటరు జాబితా సవ్యంగా ఉంటే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు.ఎలక్టోరల్ రోల్స్ 2018కి సంబంధించి జనవరి 28న నోటిఫికేషన్ ఇచ్చామని,



ఫిబ్రవరి 14వతేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, పాడేరు సబ్ కలెక్టర్ డి.కె.బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, పాలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్యకు ఎన్నికలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
జీవీఎంసీ 1,2,3వార్డుల మహిళా సమాఖ్య ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. అధ్యక్షురాలిగా రేఖ జ్యోతి, ఉపాధ్యక్షురాలిగా రావాడ జయ, ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి రమణి, సహాయక కార్యదర్శిగా తమదాన లక్ష్మి, కోశాధికారిగా జి.దేవి నియమితులయ్యారు. వీరిని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాత్రకొండ ధర్మారావు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు తదితరులు పాల్గొన్నారు.



కిలిమంజోరో అధిరోహణకు దరఖాస్తుల ఆహ్వానం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:
కిలిమంజోరో పర్వతారోహణకు గాను యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. అభ్యర్థులు ఆంధ్ర రాష్ట్రానికి చెంది ఉండాలన్నారు. ఎస్టీ,ఎస్సీ, మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు తెలుపు రంగు రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు.ఇంగ్లీష్, హిందీ మాట్లాడగలిగే వారికి కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. పురుషులు వంద మీటర్ల పరుగును 16సెకెన్లలో, 2.4కిలోమీటర్ల పరుగును పది నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. స్త్రీలు వంద మీటర్ల పరుగను 18సెకెన్లలో ,2.4కిలోమీటర్ల పరుగును 13నిమిషాల్లో అధిగమించాలన్నారు. దరఖాస్తుతో పాటుగా పుట్టిన తేదీ ధృవీకరణ, పదవతరగతి పాస్ సర్టిఫికెట్, నివాస ధృవీకరణ, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 14వ తేదీన బుక్కపాలెం పోలీసు ట్రెనింగ్ సెంటర్‌లో పరుగు పందెం నిర్వహిస్తామని వెంకటేశ్వరరావు చెప్పారు.

11న యాదవ సంఘం సమావేశం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్):
ఈనెల 11వ తేదీన టెక్కలి నియోజకవర్గం యాదవ సంఘం సమావేశం కోటబొమ్మాళి వంశధార ప్రాజెక్ట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతుందని భారత యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డాపు చిన్నారావు కోటబొమ్మాళిలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంత వరకు టెక్కలి నియోజకవర్గంలో యాదవలు మూడు తెగలుగా విభజన చెంది ఉన్నారని, ఈ మధ్య కాలంలో మూడువర్గాలకు చెందిన యాదవ సంఘం నాయకులు ఒకే తాటిపైకి రావటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ ప్రయత్నంలో భాగంగా కోటబొమ్మాళి మండలంలో నియోజకవర్గంలో ఉన్న యాదవులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవతం చేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎఎస్‌పి

పాచిపెంట, న్యూస్‌లీడర్ :
ప్రతీ ఒక్క విద్యార్థి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని పార్వతీపురం ఎఎస్‌పి ఎం.దీపికాత్రిపాఠి అన్నారు. మండలంలోని పాంచాలి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.నాగేశ్వరరావు అధ్వర్యాన ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా ఉప విద్యాధికారిణి పి.రమణమ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎఎస్‌పి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిల్లంగి, చేతబడులను నమ్మవద్దని గ్రామాల్లో ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ పి.జోగారావు, సాలూరు డిగ్రీ కళాశాల అధ్యాపకులు జ్వాలాముఖి, పి.లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యంలో పురుగులు

దత్తిరాజేరు, న్యూస్‌లీడర్ :
మండలంలోని షికారుగంజి ఆదర్శ పాఠశాల మధ్యాహ్న భోజన బియ్యంలో అత్యధికంగా పురుగులు ఉండడంతో విద్యార్థులు భోజనం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిధంగా గత కొంతకాలం నుంచి జరిగినా విద్యార్థులు భయపడి ఎవరికీ చెప్పడం లేదు. ఈ విషయం తెలుసుకున్న ఎస్.బూర్జవలస ఎస్.ఐ. రమేష్ నాయుడు ఆ పాఠశాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించారు. మనఇంట్లో అయితే ఇలాగేనా తినేది అని వారిని ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు మధ్యాహ్న భోజనం జరుగుతున్న తీరును పరిశీలించాలని ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మికి సూచించారు.

మంచి ఓటరు జాబితా ఎన్నికలకు పునాది

ఓటర్ల జాబితా రోల్ పరిశీలకులు ఎస్.ఎస్.రావత్

విజయనగరం, న్యూస్‌లీడర్ :
ప్రజాస్వామ్యానికి పునాది ఎన్నికలేనని, ఎన్నికలకు పునాది కచ్చితమైన ఓటరు జాబితా అని జిల్లా ఓటర్ రోల్ పరిశీలకులు, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్. రావత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఓటర్ల నమోదు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా రోలుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఓటర్ల పేర్లు తప్పుగా నమోదు చేయడంపై ఎక్కువగా సమస్యలు వస్తున్నాయని, జాబితాను కచ్చితంగా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు సమన్వయంతో ఓటర్ల నమోదులో తప్పులు దొర్లకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగానికి రాజకీయ పార్టీలు బాధ్యతగా సహకారం అందించాలన్నారు. రెండు నెలలుగా ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎఇఆర్‌ఒలు దరఖాస్తులు స్వీకరించడంతో పాటు ఓటరు నమోదులో పొరపాట్లు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. పొరపాట్లు జరిగితే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు.
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో 2152 పోలింగ్ కేంద్రాలు, 16 లక్షల 43 వేల 136 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 ఏళ్ల నిండిన యువత 7735 మంది ఉన్నారన్నారు. ఇప్పటి వరకు 4196 క్లెయిమ్లు వచ్చాయని చెప్పారు. ఇఆర్‌ఒలను నియమించామని చెప్పారు. సమావేశంలో డిఆర్‌ఒ ఆర్.ఎస్. రాజకుమార్, పార్వతీపురం ఆర్‌డిఒ బి.సుదర్శనదొర, ఎస్‌డిసిలు కె. సాల్మన్ రాజు, ఎం. గణపతిరావు, ఆర్. శ్రీలత, అనిత, బాల త్రిపుర సుందరి, ఎలక్షన్ డిటిలు, బిజెపి ప్రతినిధి జగన్మోహనరావు, లోక్‌సత్తా నాయకులు టి. కోటేశ్వరరావు, బిఎస్‌పి నుంచి కె.సోములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై మోడీకి లేఖ

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ ప్రధానీ నరేంద్ర మోడీకు లేఖ ద్వారా డిల్లీకు పంపించడం జరిగిందని వైసీపీ 11 వ వార్డు అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ తెలియజేశారు. సీతంధారలో శనివారం పోస్ట్‌బాక్‌లో లేఖ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడిపోయిన తర్వాత పూర్తిగా నష్టపోయిన ఆంధ్రాకు పునర్విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలును అమలు చేయాలన్నారు. ప్రత్యేక ప్యాకేజీ, రైల్వేజోన్, తదితర డిమాండ్లను లేఖద్వారా పంపడం జరిగిందన్నారు.



సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారానికి కృషి

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి న్యూస్ లీడర్:
టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి పంచాయతీలో ఇంటింటికీ తిరిగి అభివృద్ధి పనులు కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే అధికారులుకు సూచనలు, సలహాలు ఇస్తున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమస్యలు అడిగి తెలుసుకుని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ప్రజలు ,ప్రజాప్రతినిధులు, నాయకులు,పాల్గొన్నారు.

గ్రామ కమిటీలతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

స్వచ్ఛభారత్ నేషనల్ మోనటరింగ్ అధికారి చక్రవర్తి



మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలకు వివరిస్తున్న చక్రవర్తి

కోటబొమ్మాళి, (న్యూస్‌లీడర్):
గ్రామ కమిటీలతోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని, స్వచ్ఛభారత్ నేషనల్ మోనటరింగ్ అధికారి ఎ. చక్రవర్తి అన్నారు. మండలం కురుడు పంచాయతీలో కురుడు గ్రామంలో వార్డు మెంబర్లు, గ్రామ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వాటర్ సరఫరా వంటి అభివృద్ధి పథకాలు కోసం గ్రామంలో 10 నుంచి 15 మంది సభ్యులను ఒక కమిటీగా ఏర్పటుచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను, నిర్మించుకున్న వాటిని వినియోగంలో ఉన్నయా అని పరిశీలించారు. ఇంకా గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించనివారికి మీరు ఎందుకు మరుగుదొడ్లు నిర్మించుకోలేదని నిలదీశారు. మరుగుదొడ్లు నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం రూ. 15వేలు అందిస్తుందని దీనిని వినియోగించుకోవాలన్నారు. దీనికి ప్రజలు తమకు మరుగుదొడ్లు నిర్మించువాలంటే స్థలాలు లేవని చెప్పగా, స్థలాలు లేనివారికి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అక్కడ కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని, ఇందుకు గ్రామ కమిటీలు 15 రోజులకు ఒక సారి సమావేశం నిర్వహించి తీర్మానాలు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో అంగన్వాడీ పాఠశాలను పరిశీలించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుందాలేదాయని హాజరు పట్టిక, నిర్వాహణ పనితీరునుచ మోను పట్టికను, పరిసరాల పరిశుభ్రత, అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు ఉన్నయా, లేదాయని పరిశీలించారు. అలాగే వీటన్నింటికి గ్రామస్థాయిలో అన్ని సక్రమంగా కొనసాగాలన్న, గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా ఉండాలన్నా ఈ కమిటీలే కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ జిల్లా మోనటరింగ్ అధికారి మురళీధర్, ఎంపీడీఓ ఎం. రేణుక, వ్యవసాయాధికారి ఎస్. శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీఓ ఎ. అనురాధ, ఎన్ఆర్ఈజీఎస్ జి. హరిప్రసాద్, వెలుగు ఏపీఎం. ఎస్ .హేమసుందరరావు, ఉప సర్పంచ్ బోర నాగభూషనరావు, తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు అధికమైన చీడపీడలు



జర్జంగి వద్ద వేరు శనగ సాగు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్:
మండలంలోని 38 పంచాయతీల్లో ఈ రబీ సీజన్‌లో రైతన్న సాగు చేసిన వేరుశనగ పైరుకు చీడపీడలు అధికం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో క్రిమిసంహారక మందులను పిచకారీ చేసినా చీడపీడలు తగ్గడం లేదు. ఈ రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా సుమారు 2వేలు హెక్టార్లల్లో వంశధార కాలువ కింద, చెరువుల కింద ఉన్న భూములలో వేరుశనగ పైరు సాగుచేయడం జరిగింది. ప్రధానంగా వ్యవసాయాధికారులు భూసార పరీక్షలు నిర్వహించి సంబంధిత భూములలో ఏమైనా లోపాలు ఉంటే పరీక్షలు చేసి నివేదికలను రైతులకు సమర్పించారు. అయితే రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలు సాగు చేసినా చీడపీడ బాధ పంటలకు తప్పడం లేదు. ఈ ప్రాంతాంలో రైతులు ముఖ్యంగా వ్యవసాయ జీవన విధానంతోనే జీవిస్తున్నారు. గత ఐదారేండ్లుగా వరుస కరువులతో సాగు చేసిన వరి పైరు పూర్తి స్థాయిలో అపార నష్టాలకు గురైనా రైతులకు వ్యవసాయంపై మక్కువ చావక విధిలేని పరిస్థితుల్లో ఈ యేడు కూడా వేరుశనగ పైరును పెద్ద ఎత్తున సాగుచేశారు. ప్రస్తుతం నెల రోజుల వేరుశనగ పైరు పూర్తి స్థాయిలో అపార నష్టాలకు గురైనా రైతులకు వ్యవసాయంపై మక్కువ చావక విధిలేని పరిస్థితుల్లో ఈ సంవత్సరం కూడా వేరుశనగ పైరును పెద్దఎత్తున సాగు చేశారు. ప్రస్తుతం నెల రోజుల వేరుశనగ పైరుకు వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఆకుమచ్చ తెగులు, వివిధ రకాల తెగుళ్లు, ముప్వకుళ్ల తెగుళ్ల వంటి రోగాలు సోకడంతో రైతులు వేలాది రూపాయిలు వెచ్చించి క్రిమిసంహారక మందులు పిచకారీ చేసినా రోగాలు అదుపులోకి రావడం లేదు. దీంతో రైతులు ఈ యేదాదైన రబీలో వేరుశనగ పంట అధిక దిగుబడులు వస్తుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 11-2-2018



ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి

శ్రీనగర్ :

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సుంజ్వాన్‌లోని ఆర్మీశిబిరంపై శనివారం తెల్లవారుజామున 4.45 గంటలకు దాడికి పాల్పడ్డారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ఇద్దరు ఆర్మీ జవానులు, ఓ జవాను కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. తీవ్రవాదులు ఆర్మీ క్యాంపు వెనక వైపు ఉన్న నాలా ద్వారా చొరబడ్డట్టు తెలుస్తోంది. ఈ దాడిలో ముగ్గురు లేక నలుగురు తీవ్రవాదులు పాల్గొన్నట్టు సమాచారం.

ఉగ్రదాడి నేపథ్యంలో ఆర్మీ క్యాంపునకు 500 మీటర్ల వెలుపల ఉన్న అన్ని స్కూళ్లను మూసివేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. శనివారం అఫ్జల్ గురు వర్ధంతి సందర్భంగా జైషే ఈ మొహ్మద్ ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఉగ్రదాడితో కేంద్రహోం శాఖ అప్రమత్తమైంది. జమ్మూ కశ్మీర్ డీజీపీతో కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్లో మాట్లాడారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతా దళాలు, తీవ్రవాదులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

ఒకే ఏడాదిలో 53 సైబర్ నేరాలు



ఢిల్లీ:

దేశవ్యాప్తంగా 2017లో 53 వేలకు పైగా సైబర్ నేరాలు చోటు చేసుకున్నాయని కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ రాజ్యసభలో వెల్లడించారు. ఏటా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందం (సీఈఆర్‌టీ) అందజేసిన నివేదికలో ప్రకటించింది. 2014లో 44,679 సైబర్ నేరాలు, 2015లో 49,455, 2016లో 50,362, 2017లో 53,081 సైబర్ నేరాలు నమోదయ్యాయని సీఈఆర్‌టీ నివేదికలో వెల్లడించినట్లు ఆయన రాజ్యసభలో పేర్కొన్నారు. రోజురోజుకూ ఐటీ రంగంలో వస్తోన్న మార్పులు, సాంకేతిక పురోగతి, ఐటీ సంబంధిత కార్యకలాపాలు ఎక్కువ కావడంతో బ్యాంకులు, ఈ-వ్యాలెట్ సంబంధిత సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఆయన తెలిపారు.

జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) గణాంకాల ప్రకారం 2014 నుంచి 2016 వరకు దాదాపు 33,531 సైబర్ నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. వీటిని నియంత్రించేందుకు న్యాయపరమైన, సాంకేతిక, పాలనాపరమైన చర్యలు తీసుకున్నామని ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన రాజ్యసభకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరాలను నియంత్రించేందుకు నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ (ఎన్‌సీఐఐపీసీ)ని ఏర్పాటు చేశామని, దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సైబర్ నేరాలను విచారించేందుకు సైబర్ సెల్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

చిరునామా, వయస్సు నిర్ధారణకు 'ఆధార్'

ఢిల్లీ:

డ్రైవింగ్ లైసెన్స్ పొందగోరే అభ్యర్థులు ఇకపై ఆధార్‌కార్డును చిరునామా, వయస్సు నిర్ధారణ కోసం దరఖాస్తుతో పాటు సమర్పించే అవకాశం కలగనుంది. కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు-1989లో ఈ మేరకు మార్పులు చేయాలని కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వశాఖ యోచిస్తోంది. సంబంధిత ముసాయిదా పత్రాన్ని సంప్రదింపుల కోసం కేంద్రన్యాయ శాఖకు పంపిందని కేంద్ర న్యాయమంత్రి రవిశంకర్‌ప్రసాద్ రాజ్యసభలో శుక్రవారం తెలిపారు. ఆధార్‌కార్డు లేనివారు ఎప్పటిలాగే పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణపత్రం, జీవిత బీమా పాలసీ తదితరాలను ఉపయోగించుకోవచ్చన్నారు.

ఏషియన్ ఛాంపియన్ షిప్ విజేతలకు అభినందన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

ఖాట్మాండు, నేపాల్, విశాఖజిల్లా పిసాపోలో అసోసియేషన్ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ పిసాపోలో సౌత్ ఏషియన్ ఛాపియన్ షిప్‌లో విజేతలైన క్రీడాకారులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని సత్కరించి అభినందించారు. జనవరి 18 నుండి 20 వరకు జరిగిన పోటీలలో జూనియర్ విభాగంలో పీవీఎస్ఎన్ ఎస్‌పి షణ్ముఖ్ (గోల్డ్ మెడల్), సబ్ జూనియర్ విభాగంలో కె. రేష్మ (గోల్డ్ మెడల్) సాధించారు. ఈ సన్మాన కార్యక్రమంలో లాలం భాస్కరరావు, పి. సూరరాజు, సలహాదారు దానయ్య, పిసాపోలో అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్. నాగేశ్వరరావు, సి.హెచ్ అప్పలరాజు ఇతరులు పాల్గొన్నారు.

దీప ఇంట్లో సోదాలు



చెన్నై:

తమిళనాడు దివంగత సీఎం జయలలిత మేనకోడలు దీప జయకుమార్ ఇంట్లో శనివారం ఉదయం ఆదాయపన్ను అధికారుల సోదాల కలకలం చెలరేగింది. పార్టీ పదవులను అమ్ముకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడలు జరిగినట్లు అందరూ భావించారు. అయితే ఇక్కడ ఓ ట్విస్ట్ సంచలనం కలిగించింది. దాడి చేసింది అసలు ఐటీ అధికారులు కాదు. గ్యాంగ్ సినిమా తరహాలో నకిలీ ఇన్‌కం టాక్స్ అధికారులు ఈ దాడులకు యత్నించారు. ఐటీ దాడులకు వచ్చిన అధికారుల తీరుపై అనుమానం రావ డంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దీప నివాసానికి చేరుకొనేలోపే నకిలీ ఐటీ గ్యాంగ్ మెల్లగా అక్కడ నుంచి జారుకున్నారు. సినిమాలో మాదిరి పెద్ద ఎత్తున డబ్బు, వస్తువులను దోపిడీ చేయవచ్చనే ఉద్దేశంతోనే నకిలీ దాడులకు పాల్పడినట్లు భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పసికందు గొంతు కోసిన కసాయి తల్లి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

ఆకలితో పాల కోసం ఏడ్చిన ఓ పసిపాప గొంతును నిర్దాక్షిణ్యంగా కోసింది ఓ కసాయి తల్లి. మాతృత్వమే తలదించుకునేలా చేసిన ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. ఒక సంవత్సరం వయసు కలిగిన కన్న కూతురు పాలకోసం అదేపనిగా ఏడుస్తూ ఉండడంతో ఆ తల్లి మనసు కరగలేదు సరికదా, కోపంతో పదునైన ఆయుధం ఉపయోగించి, ఆ పసిపాప గొంతు కోసింది. దీంతో పాప అక్కడికక్కడే మరణించింది. ఆ తరువాత పాప శవాన్ని అక్కడే వదిలేసి తన బంధువుల ఇంటికి వెళ్ళిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను అరెస్టు చేశారు.

మణిపూర్‌లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి



మాజీ సీఎం వీరభద్రసింగ్ కుమార్తె
1984లో అడ్వకేట్‌గా ప్రస్థానం ప్రారంభించిన అభిలాష కుమారి
పోటీపడిన ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత

మణిపూర్:

హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వీరభద్రసింగ్ కుమార్తె అభిలాష కుమారి మణిపూర్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్, డిప్యూటీ సీఎం వై.జోయ్‌కుమార్, స్పీకర్ వై.ఖేమ్‌చంద్, ప్రతిపక్ష పార్టీ నేత ఓ.ఇబోబి, జస్టిస్ ఎన్.కోటేశ్వర్ తదితరులు హాజరయ్యారు. గవర్నర్ డాక్టర్ నజ్మా హెప్తుల్లా కొత్త సీజేతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్న అభిలాష కుమారి హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా అందుకున్నారు. 1984లో అడ్వకేట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ చేసిన ఆమె అనంతరం అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. 2005లో గుజరాత్ హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. ఇప్పుడు మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కాగా, వీరభద్రసింగ్ ప్రస్తుతం పలు అవినీతి కేసులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సొమ్ము రూ.10 కోట్లను అక్రమంగా కుటుంబ సభ్యులకు బదిలీ చేసిన ఆరోపణలపై ఆయనపై సీబీఐ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణలో ఉంది.

పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వాహణపై మోదీ ప్రసంగం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

పరీక్షల సందర్భంగా విద్యార్థులకు కలిగే ఒత్తిడి నుంచి కాపాడుకునే విధానాలను వివరించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని కేంద్రం అన్ని విశ్వవిద్యాలయాలకు, విద్యాసంస్థలకు ఆదేశించింది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ విద్యాసంస్థలకు లేఖ రాసింది. ఈ నెల 16న మోదీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

కవితకి పవన్ థ్యాంక్స్



హైదరాబాద్:

తెరాస ఎంపీ కల్వకుంట్ల కవితకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలంటూ పవన్ ట్విటర్‌లో పేర్కొన్నారు. 'రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఏపీకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లోక్‌సభలో మద్దతు తెలిపిన తెరాస ఎంపీ, చెల్లెలు కవిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ పవన్ ట్వీట్ చేశారు.

విభజన హామీలు అమలు చేయాలంటూ గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసన గళమెత్తిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ కల్వకుంట్ల కవిత కూడా దీని గురించి లోక్‌సభలో మాట్లాడారు. ఆంధ్రాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్రాన్ని కోరారు. ఇదిలా ఉండగా హామీల విషయంపై కేంద్రం మళ్లీ పాతమాటే చెబుతుండటంతో ఆంధ్రా నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ 2జీ స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

'తుషార్ మెహతా' పేరును స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రతిపాదించింది. దీంతో ప్రస్తుతం ఈ కేసులో వాదనలు వినిపిస్తున్న ఆనంద్ గ్రోవర్‌ను స్థానంలో మెహతా నియమితులయ్యారన్న మాట. ఈ మేరకు గురువారం ఓ గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్రం విడుదల చేసింది. ఫిబ్రవరి 19న సీబీఐ పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశం ఉంది. కాగా, సరైన సాక్ష్యాలు సీబీఐ సమర్పించకపోవటంతో 2జీ కుంభకోణంలో రాజా, కనిమొళి(కరుణానిధి కూతురు)తో సహా 17 మం?దిని నిర్దోషులుగా పేర్కొంటూ సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించిన విషయం విదితమే. తీర్పు అనంతరం సీబీఐ, ఈడీ విభాగాలపై తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. ఈ తీర్పుతో సీబీఐ పరువును, ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. 2008లో గుజరాత్ ప్రభుత్వానికి అదనపు అడ్వొకేట్ జనరల్‌గా ఆయన పని చేశారు. ఆపై కేంద్రం ఆయన్ని 2014లో అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. కేసు ఎలాంటిదైనా సరే ముఖ్యమైన పాయింట్లతో ఆయన వాదనలు వినిపిస్తారనే పేరుంది. దీంతో 2జీ కేసులో వాదనలకు సమర్థుడిగా పేరున్న ఆయన సరైన వ్యక్తని కేంద్రం నిర్ణయించుకుంది.

భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ-2021

దుబాయ్:

ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమైంది. కానీ, ఇందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి. ముఖ్యంగా పన్ను మినహాయింపు. 2021లో భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాలంటే పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతోంది ఐసీసీ.

2016లో టీ20 ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం టోర్నీ నిర్వహణకు పన్ను మినహాయింపు ఇవ్వలేదట. దీంతో ఐసీసీ నిర్వాహకులు 'భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించడానికి మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. కాకపోతే మాకు పన్ను మినహాయింపు కావాలి అని కోరుతున్నారట. ఎందుకంటే మాకు టోర్నీ నిర్వహించడానికి చాలా పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది. ఇలాంటి సమయంలో పన్ను మినహాయింపు మాకు కాస్త ఊరట ఇచ్చే అంశం' అని తెలిపారు.

దీనిపై ఇప్పటికే బీసీసీఐ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. క్రీడలను జీవితంలో భాగం చేసుకోమని పిలుపునిచ్చిన ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి మరి.



బస్సు ఢీకొని యువకుడి మృతి

అనంతగిరి, న్యూస్‌లీడర్:

అనంతగిరి మండలంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ఘటనా స్థలిలోనే మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సీతంపేట గ్రామానికి చెందిన ఆదారి అప్పారావు అనే యువకుడు బైకుపై ఎస్.కోట వెళ్తున్నాడు. కాశీపట్నం ఎర్రిగెడ్డ దగ్గరకు వచ్చే సరికి విశాఖ నుంచి అరకుకు వెళ్తున్న జయశ్రీ ట్రావెల్స్‌కు చెందిన టూరిస్టు బస్సు వెనుక నుంచి బైకును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పారావుకు తీవ్రగాయాలయ్యాయి. తలపై తగిలిన గాయం కారణంగా అధిక రక్తస్రావం జరగడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కేసును అనంతగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బుద్ధి కుశలతకు చదరంగం దోహదం: స్వాతి కృష్ణారెడ్డి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

పిల్లల్లోని సృజనాత్మకత, బుద్ధి కుశలతకు దర్పణం పట్టేది చదరంగం అని స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. స్వాతి ప్రమోటర్స్ సౌజన్యంతో జిల్లా పరిషత్ ప్రాంగణంలో విశాఖ జిల్లా చెస్ ప్లేయర్స్ పేరెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చదరంగం పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశలో పిల్లలకు ఇచ్చే ప్రోత్సాహం వారిని దేశానికి ప్రయోజకులుగా మార్చే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. చదరంగం పిల్లల్లోని ఆలోచనాపటిమను పెంపొందిస్తుందన్నారు. తల్లిదండ్రులే నిర్వాహకులుగా మారి చదరంగం పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పాడేరు ప్రాంతానికి చెందిన చెస్ క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామగ్రిని కృష్ణారెడ్డి అందజేశారు. విశాఖపట్నం చెస్ ప్లేయర్స్ పేరెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ పి.సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీ బి. మహాలక్ష్మి, ట్రెజరర్ కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ఫోర్టిస్ అంశాన్ని పరిశీలిస్తున్నాం: సెబీ

ఢిల్లీ:

ఫోర్టిస్ హెల్త్‌కేర్ వివాదానికి సంబంధించిన విషయాన్ని పరిశీలిస్తున్నామని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వెల్లడించింది. ఫోర్టిస్ హెల్త్‌కేర్‌కు చెందిన ఫోర్టిస్ హాస్పిటల్స్ నుంచి కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న సింగ్ సోదరులకు రూ.500కోట్ల రుణం ఇవ్వడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. బోర్డు అనుమతి లేకుండా వీళ్ల రుణం తీసుకున్నారు. ఈ మేరకు సెబీ ఫోర్టిస్ అంశాన్ని పరిశీలిస్తోంది. నేడు సెబీ బోర్డు మీటింగ్ అనంతరం సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగి ఈ విషయాన్ని విలేకరుల వద్ద వెల్లడించారు. నిన్న ఫోర్టిస్ హెల్త్‌కేర్‌కు సెబీ ఈ విషయంపై నోటీసులు కూడా పంపించింది. ఈ నోటీసులపై ఫోర్టిస్ స్పందిస్తూ.. స్వల్ప కాలిక పెట్టుబడుల కింద ఏడాది క్రితం ఈ రుణాన్ని ఇచ్చామని, పూర్తి హామీతో షరతులకు లోబడే ఇచ్చామని వెల్లడించింది. ముందుగా నిర్దేశించుకున్న గడువు ప్రకారం వారు రుణం తీర్చేస్తారని తాము విశ్వసిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ వివాదంతో ఇప్పటికే సింగ్ సోదరులు మల్విందర్ మోహన్ సింగ్, శివీందర్ మోహన్ సింగ్‌లు కంపెనీ బోర్డుకు రాజీనామా చేశారు.

రాజ్యాంగ సంస్థలపై మతోన్మాద దాడి: ఏచూరి

భీమవరం:

సిపిఎం 25వ రాష్ట్ర మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి ప్రారంభోపన్యాసం చేస్తూ... ఆంధ్రప్రదేశ్ లో పార్టీకి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర మహాసభలు జరుగుతున్న ఈ రెండు రోజుల్లో ఈ దిశగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులు జోడించి చర్చలు జరుగుతాయన్నారు. తీవ్రమైన ఆర్థిక విధానాలు, మతోన్మాద హింస, నిరంకుశ చర్యలు, రాజ్యాంగ సంస్థలపై దాడి, అమెరికాకు లొంగుబాటు వంటి పలు అంశాలపై చర్చిస్తామన్నారు. విదేశీ విధానం, రక్షణ రంగం, అంతర్గత భద్రతలో అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారత్ మారిందని అన్నారు. ఒక శాతం ధనవంతుల చేతిలో 73 శాతం సంపద చేరిందని, 99 శాతం ఈ జనాలకు 23 శాతం మాత్రమేనని అన్నారు. ఆర్థిక దోపిడీ పెరిగిందిని, బ్యాంకులో కోట్ల రూపాయలు రుణాలు తోసుకొని కార్పొరేట్ పెద్దలు ఎగ్గొట్టారని, వాటిని బెయిల్ అవుట్ చేసేందుకు ప్రభుత్వం పూనుకోవడంతో ప్రభుత్వం సంక్షోభంలో పడిందన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ లోనే సంక్షోభం ఉందని, అందువల్ల దీనికి సోషలిజం ఒక్కటే ప్రత్యామ్నాయం అన్నారు. మోదీ హయాంలో రైల్వే.. రక్షణ.. రీటైల్ ఇలా అన్ని



రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆటో మేటిక్ గా అనుమతించారని అన్నారు. రక్షణతో సహా అన్ని ప్రభుత్వ రంగాలను ప్రయివేటు పరం చేస్తున్నారని, దీనివల్ల సంక్షోభంలో ఉన్న కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ఫలితంగా ప్రజలపై భారాలు పెరుగుతుందన్నారు. అంబానీ జియోకు అంబాసిడర్ గా మారారని, జైహింద్ నినాదాన్ని మోదీ జియో హింద్ గా మార్చారని అన్నారు. డిజిటల్ లావాదేవీల్లో విదేశీ కంపెనీలకు లాభం చేకూరుస్తున్నారు. ప్రతి లావాదేవికి రెండు మూడు శాతం ఛార్జ్ పడుతుంది.

సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం

ఆదివారం 11-2-2018

అఖిల్‌తో వర్మ మూవీ

తన మొదటి సినిమా చేదు అనుభవం నుంచి బయటపడి హలో సినిమాతో ఫర్వాలేదని అనిపించుకున్నాడు అక్కినేని హీరో అఖిల్. విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో వచ్చిన హలో అఖిల్‌లోని టాలెంట్ ఏమిటో ఇండస్ట్రీకి.. ప్రేక్షకులకు తెలియజేసింది. హలో తర్వాత అఖిల్ తన తరవాత సినిమాను వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ డైరెక్షన్ లో చేయడానికి రెడీ అవుతున్నాడు. అఖిల్‌తో తీయడానికి మంచి కథలు ఉంటే చెప్పాలని రామ్ గోపాల్ వర్మ ఈమధ్య తన అసిస్టెంట్లను కోరాడు. వాళ్లలో ఒకరు చెప్పిన స్టోరీ అఖిల్ కు నచ్చింది. అయితే ఈ సినిమా అసిస్టెంట్లు కాకుండా డైరెక్టర్ గా రామ్ గోపాల్ వర్మనే డైరెక్ట్ చేయమని కోరాడని తెలుస్తోంది. ముందు ఆయన కూడా దీనికి పెద్దగా ఇష్టపడక పోయినప్పటికీ అఖిల్ పట్టుదలగా ఉండటంతో సరేనన్నాడట. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ప్రస్తుతం అఖిల్ తండ్రి.. నాగార్జునతో ఓ యాక్షన్ చిత్రం చేస్తున్నాడు. దీని షూటింగ్ జోరుగా సాగుతోంది. ఇదయ్యాకనే అఖిల్ సినిమా గురించి ఆర్జీవీ ఆలోచించే అవకాశముంది.

వైట్ అండ్ వైట్‌లో హాట్‌గా
రకుల్ ప్రీత్



గాలి – నీటి మహిమల వల్ల కొంద రిలో మార్పులు వస్తాయి అని పెద్దవారు అనడంలో ఒక్కోసారి నిజ ముందని అనిపిస్తోంది. అందుకు బెస్ట్ ఉదాహర ణలను కొంత మంది హీరోయిన్స్ చాలా క్లియర్ గా చూపించేస్తున్నారు. ఆ ఉదాహరణలో బెస్ట్ ఉదాహ రణ మన రకుల్ ప్రీత్ సింగ్. అమ్మడిది నార్త్ బ్లడ్ అయినప్పటికీ సౌత్ లో ఉన్నన్ని రోజులు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఎక్కువగా కనిపిం చేది. గ్లామర్ డ్రెస్సుల్లో కూడా కనిపించేది కానీ ఓ లిమిట్‌లో ఉండేది. కానీ ఎప్పుడైతే బాలీవుడ్‌కి బండిని యూ టర్న్ తీసుకుందో అమ్మడికి అక్కడి గాలి బాగా తగిలేసింది. బాలీవుడ్‌లో ఇన్నోసెంట్ హీరోయిన్లే బికినిలో కనిపిస్తున్నారు. నేను ఆ లుక్ ని టచ్ చేస్తే తప్పే ముందు అనుకున్నట్లు ఉంది. వెంటనే బడా మ్యాగజైన్ కవర్ పేజ్ అందతో అడ్డు అదుపు లేకుండా బికినీ లుక్ ని దాదాపు టచ్ చేసింది. నిన్నటి వరకు మ్యాక్సీమ్ కవర్ పేజ్ పై ఓ యాంగిల్స్‌లో కనిపించి న రకుల్ ఈ రోజు అందా లను నిలబెట్టి కుర్రకా రును నిల్చున్న చోటే పడిపోయేలా చేసింది. ఆమె నటించిన బాలీ వుడ్ సినిమా అయ్యారి మరి కొన్ని రోజుల్లో రిలీజ్ కాబో తోంది. దీంతో అమ్మడు తన హాట్ స్టిల్స్ తో రచ్చ చేస్తుండడంతో ఆ సినిమాలో కనిపించబో తోన్న బామ ఈ పిల్లేనా అని చర్చించుకుంటున్నారు. సినిమా పై అంచనాలు పెద్దగా లేక పోయినప్పటికి రకుల్ ప్రయత్నాలు చూస్తుంటే రిజల్ట్ తో సంబంధం లేకుండా అక్కడ ఛాన్సులు కొట్టేయలని చూస్తోంది అన్నట్లు ఉంది. అయినా ఎంత బాలీవుడ్ వెళితే మాత్రం ఇలా లోదుస్తుల్లో బికినీల్లో రెచ్చిపోవాలా? కొన్ని కౌంటర్లు తప్పడం లేదు.

పెద్దబ్యానర్‌లో ఛలో డైరెక్టర్



చక్కటి పాటలు.. ఓ మంచి ప్రేమకథ.. కాస్తంత ఎంటర్ టెయిన్ మెంట్ అన్నీ జోడించి ఛలో సినిమా తీసి డీసెంట్ హిట్ కొట్టాడు డైరెక్టర్ వెంకీ కుడుముల. యంగ్ హీరో నాగశౌర్య సొంతంగా నిర్మించిన ఈ చిత్రం బాక్సా ఫీస్ ను బాగానే ఆకట్టు కుంది. శాండల్ వుడ్ హీరోయిన్ రష్మిక మందన్న ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన్నా ఇక్కడి ప్రేక్షకులను మైమరిపిస్తోంది. ఛలో సినిమాకు వచ్చిన హిట్ టాక్ వెంకీ కుడుములకు మరో అవకాశాన్ని తెచ్చిపెట్టింది. టాలీవుడ్ లో పెద్ద సినిమాలు వరసగా తీస్తూ వస్తున్న హారిక అండ్ హాసిని బ్యానర్ లో సినిమా డైరెక్ట్ చేసే అవకాశం వెంకీని వరించిందని టాలీవుడ్ లో న్యూస్ వినిపిస్తోంది. తాను తరవాత డైరెక్ట్ చేయదలచుకున్న కథకు సంబంధించి ఓ లైన్ ను వెంకీ నెరేట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ లైన్ నచ్చడంతో దీనికి సంబంధించి పూర్తి స్క్రిప్ట్ రెడీ చేస్తే సినిమా తీసేందుకు ప్రొడక్షన్ హౌస్ ఓకే చెప్పిందట. ఈ సినిమాను పెద్ద స్టార్లతో భారీగా తీయాలని మూవీ టీం ఆలోచిస్తోంది. హారిక అండ్ హాసిని బ్యానర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కు సొంత బ్యానర్ లాంటిది. వరసగా అతడితోనే సినిమాలు తీస్తూ వచ్చింది. ఇప్పుడు త్రివిక్రమ్ తో కాకుండా అతడి శిష్యుడుతో సినిమా తీయడానికి సిద్ధమవడమంటే విశేషమనే చెప్పాలి. గురువు త్రివిక్రమ్ లాగా వెంకీ కుడుములకు మంచి రైటింగ్ స్కిల్స్ ఉండటం అతడికి ప్లస్సయింది.


ఆ డబ్బుతో విల్లా కట్టొచ్చు



కొంత మంది తారలు చూడటానికి సింపుల్ గా ఉన్నప్పటికీ రియల్ లైఫ్ లో చాలా రిచ్ ని మెయింటెన్ చేస్తారు. అలాంటి తారలు మన పరిశ్రమలో చాలా మందే ఉన్నారు. ఇక హీరోయిన్స్ కూడా దాదాపు అలాంటి లైఫ్ కె ఎక్కువగా ఇష్టపడతారు. అలాంటి వారిలో క్యాథరిన్ త్రెసా కూడా ఉంది. పైసా సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన హాట్ బ్యూటీ డబ్బును మంచి నీళ్లలా కార్చుపెట్టేస్తుందట. తనను తాను ఏ మాత్రం తక్కువగా చూసుకోదని తెలుస్తోంది. రీసెంట్ గా ఆమె సన్నిహితుల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం క్యాథరిన్ ఇటీవల హైదరాబాద్ లో ఒక మంచి ఇల్లును సెట్ చేసుకుందట. అయితే ఆమె ఇంటి ఇంటేరియర్ కోసం డబ్బును ఖర్చు పెట్టిన విషయం తెలిస్తే ఎవ్వరైనా షాక్ అవ్వాల్సిందేనట. క్యాథరిన్ త్రెసా ఎంతగా ఖర్చుపెట్టిందంటే..దానికి ఈక్వల్ గా ఒక లగ్జరీ విల్లాను కట్టేసుకోవచ్చుట. ఆ స్థాయిలో అమ్మడు డబ్బును వాడుతుందట. క్యాథరిన్ సినిమా లతోనే కాకుండా బిజి నెస్‌లలో కూడా డబ్బును ఇన్వెస్ట్ చేసి బాగానే సంపాది స్తుందట కేథరన్.

డా॥ కూటికుప్పల సూర్యారావుకు
జాతీయ విశిష్ట సేవా పురస్కారం

లయన్స్ క్లబ్ దశాబ్ది ఉత్సవాలలో 'స్వర్ణసింహ' బిరుదు ప్రదానం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రఖ్యాత వైద్య నిపుణులు పద్మశ్రీ ఆచార్య డా. కూటికుప్పల సూర్యారావుకు దక్షిణ లయన్స్ క్లబ్ ప్రతిష్టాత్మక జాతీయ విశిష్ట సేవా పురష్కారానికి ఎంపికయ్యారు. లయన్స్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దక్షిణ లయన్స్ క్లబ్ ఈ పురస్కారంతో పాటు సూర్యారావుకు స్వర్ణసింహ బిరుదు ప్రదానం చేయనుంది. ఇటీవల హైదరాబాద్ లో ఆటా– టాటా సంస్థ ప్రముఖ నటుడు క్రిష్ణ, కేంద్ర ప్రభుత్వ సహాదారుడు సతీష్ రెడ్డిలతో కలిసి డాక్టర్ సూర్యావును విశిష్ట పురష్కారం తో సత్కరించింది. అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఫెలో షిప్ కలిగిన డాక్టర్ సూర్యారావు ఉత్తరాంధ్రకు సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఎన్నో విదేశీ అవకాశాలున్నా, విశాఖ కేంద్రంగానే సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే తన లక్ష్యంగా ఆయన వివిధ అంశాలపై విస్తృత పరిశోధనలు చేశారు. 1993 లో ఎయిడ్స్ వ్యాధిపై అయన సమర్పించిన పరిశోధన పత్రాన్ని ఉత్తమమైనదిగా నిర్ణయించి, కోల్‌కత్తాలో ఎన్ ఆర్ ఎస్ వైద్య కళాశాల ఆయనకు డాక్టర్ రంగనాథం మెమోరియల్ అవార్డు ఇచ్చి సత్కరించింది. విశాఖ లోని మురికివాడల బాలల సంక్షేమానికి చేసిన కృషికి గాను 1997 లో విజయ్ గుజ్రాల్ అవార్డు అందుకున్నారు. అలాగే తాను స్థాపించిన చైల్డ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా బాలల సంక్షేమానికి చేసిన కృషికి గాను 2002 లో జాతీయ అవార్డును అందుకున్నారు. 2003 లో రాజా కందస్వామి ముదలియార్ గోల్డ్ మెడల్, 2006 లో ఎయిడ్స్ రంగంలో చేసిన సేవలకు డిసెంనియల్ అవార్డు లభించాయి. 2008 లో కోల్‌కత్తా లో అమ్ముమని రామదాస్ సత్కరించిన తొమ్మిది మంది వైద్య నిపుణులలో సూర్యారావు కూడా వున్నారు. 2008 లో భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి సత్కరించిన నాటికే ఆయనకు వైద్యరంగంలో చేసిన సేవలకు గాను ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు, వివిధ దేశాల వైద్య విశ్వవిద్యాలయాల నుంచి డాక్టరేట్లు, ప్రశంసా పత్రాలు లభించి ఉన్నాయి. కెనడాలోని కెల్ గరీ యూనివర్సిటీ, ఆస్ట్రేలియాలోని కెన్ బెర్రా యూనివర్సిటీ, అమెరికాలోని హార్వార్డ్ యూనివర్సిటీ, రాయవెల్లూరులోని డిపార్టు మెంట్ ఆఫ్ మెడిసిన్ నుంచి ఫెల్లో షిప్ లు అందుకున్నారు. అమెరికాలోని ఆరిజోనా యూనివర్సిటీకి విజిటింగ్ ప్రొఫె సరుగా కూడా పనిచే శారు. ఇక జన్మభూమికి సేవ చేయాలన్న ఆశయంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్రా, కాకతీయ, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల్లో ప్రాణాంతక హెచ్ఐవీ పరిశోధన, శిక్షణకు సంబంధించి రిసోర్స్ పర్సన్ గా పనిచేశారు. ఈ నెల 11 వ తేదీన ఆంధ్రవిశ్వ కళాపరిషత్ టిఎల్ ఎన్ సభా హాలులో, డాక్టర్ ఎన్టీయార్ యునివర్సిటి ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉప కులపతి ప్రొఫెసరు సీవీరావు, భారత ప్రభుత్వ పూర్వ ముఖ్య కార్యదర్శి ఇఎఎస్ శర్మ చేతుల మీదుగా డాక్టర్ సూర్యారావు ఈ పురస్కారాలను అందుకోనున్నారు.

సమంత మూగ అమ్మాయే !



ఒక్కనిమిషం వ్యవధి ఉన్న టీజర్ తో రంగస్థలం మూవీపై ప్రేక్షకుల్లో విపరీతమైన క్యూరియాసిటీ పెరిగింది. చాలా ఏళ్ల తరవాత తెలుగులో పీరియాడికల్ సినిమాలో ఓ స్టార్ హీరో నటించడం.. అదీ పూర్తి రూరల్ బ్యాక్ గ్రౌండ్ తో తెరకెక్కిన సినిమా కావడంతో రంగస్థలంపై అంచనాలు బాగా పెరిగాయి. మొదటిగా రిలీజైన రంగస్థలం టీజర్ లో హీరో రామ్ చరణ్ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేశారు. దీంతోపాటుగా ఇందులో రామ్ చరణ్ చెవిటివాడిగా కనిపిస్తాడనేది కూడా కన్ఫర్మ్ చేశాడు. ఇదే టైంలో హీరోయిన్ సమంత ఇందులో మూగదానిగా కనిపించనుందనే మాట చాలా రోజుల నుంచి వినిపిస్తోంది. తాజాగా సమంత పాత్రతో ఓ టీజర్ విడుదల చేశారు. ఇందులో ఆమె పూర్తి డీ గ్లామరైజ్డ్ రోల్ చేసింది. తొలి టీజర్ లో చిట్టిబాబు పాత్ర తన గురించి తాను పరిచయం చేసుకుంటూ సాగుతుంది. ఇప్పుడొచ్చిన టీజర్ లోనూ సమంత చేసిన రామలక్ష్మి పాత్ర గురించి కూడా చిట్టిబాబు పాత్రే నెరేట్ చేస్తూ వచ్చింది. దీనిని బట్టి చూస్తే సమంత మూగ అమ్మాయి పాత్రే చేసి ఉంటుందని అభిమానులు లెక్కలు వేస్తున్నారు.

స్వచ్ఛతలో విశాఖ తొలిస్థానమే లక్ష్యం

- సీఎంఆర్ సెంట్రల్‌లో మెగా రక్తదాన శిబిరం
- జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : విశాఖ నగరాన్ని స్వచ్ఛత పోటీలల్లో మొదటి స్థానంలో నిలపడమమే లక్ష్యమని, దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్ తెలియజేశారు. మద్దిలపాలెం సీఎంఆర్ సెంటర్‌లో పలు సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని జీవీఎంసీ కమిషనర్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. రక్తదానం మనేది మరో ఇద్దరికి ప్రాణదానంవంటిదని అన్నారు. రక్తదానంపై గతంలో కన్నా చాలా మార్పు వచ్చిందని, స్వచ్ఛందంగా ముందుకు రావాడం అభినందనీయమన్నారు. ఇంకా రక్తదానంపై అపోహాలు వున్నాయని, రక్తం కొరతతో మరణించిన వారి సంఖ్యను పూర్తిగా రక్తదాతలు ద్వారా రూపుమాపాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలలో ప్రజలు పాల్గొనాలని చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయమన్నారు. స్వచ్ఛ భారత్ అంబాసిడర్ సింబాయసిస్ నరేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సర్వేక్షణ్ పోటీలలో నగర ప్రజలంతా పాల్గొనాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నగరాన్ని తొలిస్థానంలో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జీవీఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్ ఇన్‌చార్జి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ పోటీలక నగరం ముందంజలో వుండేందుకు ఇప్పటికే కమీషనర్ హరినారయణ్ ఇచ్చిన ఆదేశాలు మేరకు విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింద న్నారు. దీనికి నగరంలో అన్ని వర్గాల వారుతో పాటు ముఖ్యంగా యువత ముందుకు రావాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి సాంబశివరావు, స్వచ్ఛభారత్ అంబాసిడర్ పిఎల్‌కె. మూర్తి, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి కెవి.సుమన తదితరులు పాల్గొన్నారు.

మూవీ రివ్యూ
మరో క్లాసికల్ మూవీగా
తొలిప్రేమ



ఫిదా సినిమాతో ఘనవిజయం సాధించిన మెగా హీరో వరుణ్ తేజ్ లీడ్‌రోల్‌లో తెరకెక్కిన మరో ఫీల్ గుడ్ లవ్ స్టోరి తొలిప్రేమ. పవన్ కళ్యాణ్ హీరోగా చరిత్ర సృష్టించిన తొలిప్రేమ టైటిల్‌తో తెరకెక్కిన ఈ సినిమాతో వరుణ్ మరోసారి అదేఫీట్ రిపీట్ చేయాలని ప్రయత్నించాడు. వెంకీ అట్లూరిని దర్శకుడిగా పరిచయం చేస్తూ బీవీయస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా.. వరుణ్‌కు మరో బిగ్ హిట్ అందించిందా..? తొలి ప్రయత్నంలో వెంకీ అట్లూరి సక్సెస్ సాధించాడా.. తెరపైనే చూడాలి..

వరుణ్ తేజ్.. ఆదిత్య పాత్రలో ఒదిగిపోయాడు. ఫిదా సినిమాతో లవర్ బాయ్ ఇమేజ్ సొంతం చేసుకున్న వరుణ్ ఈ సినిమాలో ఆ ఇమేజ్‌ను కంటిన్యూ చేశాడు. స్టైలిష్ గా కనిపించాడు. అయితే కొన్ని సీన్స్‌లో వరుణ్ కాస్త బొద్దుగా కనిపించి ఇబ్బంది పెట్టాడు. గత సినిమాలతో పోలిస్తే నటన పరంగానే కాదు డ్యాన్స్‌లపరంగా కూడా చాలా ఇంప్రూవ్‌మెంట్ చూపించాడు వరుణ్. (సాక్షి రివ్యూస్)వర్ష పాత్రకు రాశీఖన్నా పూర్తి న్యాయం చేసింది. పరిస్థితులను బట్టి సర్దుకుపోయే అమ్మాయిగా అద్భుతంగా నటించింది. రాశీ కెరీర్ లోనే వర్ష బెస్ట్ క్యారెక్టర్ అనటంలో ఏ మాత్రం అతిశయోక్తిలేదు. రాశీ కూడా అదే స్థాయి పర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్ లో రాశీఖన్నా నటనకు యూత్ ఆడియన్స్ ఫిదా అవుతారు. హీరో ఫ్రెండ్‌గా ప్రియదర్శి ఫుల్ లెంగ్త్ రోల్‌లో కనిపించాడు. గత సినిమాలతో పోలిస్తే కామెడీ కాస్త తగ్గినా. మంచి నటన కనబరిచాడు. బెట్టింగ్ రాజు గారు పాత్రలో హైపర్ ఆది తన మార్క్ పంచ్ డైలాగ్‌లతో అలరించే ప్రయత్నం చేశాడు. సీనియర్ నటులు నరేష్, సుహాసినిలవి దాదాపు అతిథి పాత్రలే అయినా ఉన్నంతలో తమ పాత్రలకు న్యాయం చేశారు.

దర్శకుడు వెంకీ అట్లూరి తొలి ప్రయత్నంగా పెద్దగా ప్రయోగాలు చేయకుండా ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌నే ఎంచుకున్నాడు. హీరో హీరోయిన్లు ప్రేమించుకోవటం తరువాత విడిపోవటం తిరిగి కలుసుకోవటం అన్నది గతంలో చాలా సినిమాల్లో చూసిన కథే అయినా.. తనదైన కథనంతో తొలిప?ప్రేమను ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించి సక్సెస్ సాధించాడు. తొలి భాగాన్ని యూత్ మెచ్చే ఎంటర్‌టైనింగ్ అంశాలతో తెరకెక్కించాడు వెంకీ. సెకండ్ హాఫ్‌ను ఎమోషనల్ డ్రామాగా చూపించే ప్రయత్నంలో కాస్త సాగదీసినా మంచి క్లాసిక్ మూవీగా వుంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL** andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

ఘనంగా రాముల వారి తీర్థం



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: విజయరామరాజుపేటలోని సీతారాముల ఆలయం వద్ద శనివారం తీర్థమహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా గుర్రపు పందాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కోలాటాలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

నిధుల మంజూరులో ఇంత పక్షపాతమా..

❖ వైకాపా సర్పంచ్‌ల నిరశన

❖ వైకాపా, తేదేపా సభ్యుల మధ్య ఘర్షణ



తేదేపా, వైకాపా సభ్యుల మధ్య తోపులాటలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

తమ గ్రామాలకు నిధులు మంజూరులో మరీ ఇంత పక్షపాతము పనికిరాదని తేదేపా నాయకులను, అదికారులను పలువురు సర్పంచ్‌లు నిలదీశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దోడే కొండమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. వివిధ శాఖలపై సమీక్ష నిర్వహిస్తుండగా పలువురు సర్పంచ్‌లు వేదిక వద్దకు వచ్చి తమ గ్రామాలకు ఉపాధి నిధులు మంజూరులో వివక్షచూపుతున్నారని మండి పడ్డారుతేదేపాకే చెందిన పోలేపల్లి సర్పంచ్ సీతా వెంకటరమణతో పాటు, వైకాపాకు చెందిన బుచ్చెయ్యపేట, పి.భీమవరం, తురకలపూడి, దిబ్బిడి సర్పంచ్‌లు సుంకర గాంధీ, పినపోలు.రామునాయుడు, గంట్ల అప్పలనాయుడు, పెదిరెడ్ల మాణిక్యం, ఎంపీటీసీ పాతాళశ్రీనులు అధికారులను నిలదీశారు. కేంద్రం పంచాయితీలకు ఇచ్చే నిధులపై మీ పెత్తనమేమిటని ప్రశ్నించారు. రెండో విడతలో మీ గ్రామాలకు నిధులు మంజూరవుతాయని మండల ఇంజనీరింగ్ అధికారి రాజు తెలిపారు. మార్చిలోగా పనులు పూర్తి చేయాల్సిన సమయంలో ఇపుడెలా నిధులు మంజూరు చేస్తారని సర్పంచ్‌లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తేదేపాకు చెందిన ఆర్.భీమవరం, నీలకంఠాపురం సర్పంచ్‌లు మలిరెడ్డి బుజ్జి, కోటసత్యనారాయణలు గతంలో మీకిచ్చిన నిధులనే మీరు వినియోగించుకోలే కపోయారని ఎదురుదాడి చేయడంతో తేదేపా,వైకాపా సభ్యుల మధ్య వాగ్వాదం, తోపులాటలు జరిగాయి. వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు జోక్యం చేసుకుని వీరికి సర్ది చెప్పారు. అనంతరం సర్పంచ్‌లు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తమ నిరశన తెలిపారు. మండలంలో ప్రతిపక్షానికి చెందిన 11 పంచాయితీలకు నిధులు మంజూరులో వివక్ష చూపుతున్నారని వీరు ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలను అమలుచేయాలని కోరుతూ సభ్యులు అంతకు ముందు ఏకగ్రీవం తీర్మానం చేశారు. కాగా ఈ దఫా మండల సమావేశానికి సూపర్ సర్పంచ్‌లు, సూపర్ ఎంపీటీసీలను అనుమతించలేదు. కేవలం సభ్యులకు మాత్రమే సభలో ప్రవేశానికి అనుమతిచ్చారు. వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, ఎంపీడీఓ కొండలరావు, డిటి రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సూపర్‌లకు అనుమతివ్వకపోవడంతో సభకు సభ్యుల హాజరు సగానికి మించలేదు.

రానున్నది జగన్ రాజ్యమే



కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్

రానున్నది జగన్ రాజ్యమే అని విశాఖజిల్లా వైసిపి అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం స్థానిక కృష్ణాపేలస్‌లో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన గణేష్‌ను ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. అనుసంధ సంఘాల పటిష్టంగా పనిచేయాలని కోరారు. వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకర్‌గణేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి అధికారంలో రావడం కాయమన్నారు. పార్టీలో కలవాలనుకునే నాయకులను కలపుకోవాలని చెప్పారు. పార్టీ ప్రజల పక్షాన పని చేస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అంతకు ముందు మాకవరపాలెం మండల పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప తనకే వైసిపి టికెట్ వస్తుందని చెప్పడం నిజంగా హాస్యస్పదమన్నారు. ఆమె గ్రామాల్లోకి వస్తే తరివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి జమీలు, నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు సత్యనారాయణ, గొలుగొండ పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విజేతలుగా న్యాయశాస్త్ర విద్యార్థులు



విజేతలైన విద్యార్థులతో వీసీ కేశవరావు

సబ్బవరం, న్యూస్‌లీడర్:

ఈ నెల 1, 2, 3 తేదీల్లో విశాఖలో ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పోటీలలో సబ్బవరం దామోదర్ సంజీవయ్య లా యూనివర్శిటీ విద్యార్థులు విజేతలుగా గెలిచారు. ఈ మేరకు లా యూనివర్శిటీ వీసీ వి.కేశ్వరరావు శనివారం విలేకరులతో మాట్లాడుతూ నాలుగు విభాగాలలో ఈ విద్యార్థులు పాల్గొని విజేతలయ్యారని, ఫేస్ పెయింటింగ్‌లో ప్రథమ స్థానం అంజిని హారిక, వర్ష మిత్రా కైవసం చేసుకోగా కాన్సొలేషన్ బహుమతులు అసుతోష్ గౌతమ్, వజస్విని త్రిపాఠి, డ్యాన్సుల్లో ద్వితీయ స్థానం అసుతోష్ గౌతమ్ పొందగా యాడ్ మేకింగ్‌లో ప్రథమ బహుమతి అసుతోష్ గౌతమ్, వజస్విని త్రిపాఠిలు సాధించగా సింగింగ్ విభాగంలో తృతీయ స్థానం నితీష్ చంద్ర సాధించారని వీసీ కేశవరావు తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 14వ తేదీన దామోదర సంజీవయ్య జన్మదినం సందర్భంగా అమెరికా నుంచి ఈసర్ వాలీకర్ జరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అమెరికా పైచదువులు చదివేందుకు ఏం చేయాలో విద్యార్థులకు తెలియజేస్తారని కేశవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ దయానంద మూర్తి, కల్చరల్ యాక్టివిటీస్ కన్వీనర్ సీహెచ్ లక్ష్మి, విశ్వ చంద్రలు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయినా పట్టించుకోరా...

ఇసుక తవ్వకాలపై ఆగ్రహం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఇసుక తవ్వకాలు,రవాణా కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాలు పోయినా అధికారులు పట్టించు కోరా అంటూ రాజాం సర్పంచ్ నాగులాపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని తురకలపూడికి చెందిన మంత్రి గోపి శనివారం కశింకోట మండలం కొత్త అచ్చెర్ల సమీపంలో ఇసుక లారీ ఢీకొని మరణించాడని, అతని సతీమణి కుమారికి ఇదే ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఇసుక లారీలు ఇష్టారాజ్యంగా తిరుగుతుండడంతోనే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా యని, మండలంలోని వెదుళ్లగెడ్డ, వడ్డాది సంతబయలు, విజయరామ రాజుపేట పెద్దేరు నదుల నుండి రోజూ వందలాది లారీలలో ఇసుక కేటీ, మల్లాం రోడ్ల మీదుగా తరలిపోతున్నాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారు, అనుభవం లేని యువకులు ఇసుక వాహనాలు నడుపుతున్నారని, ఇసుక లారీల రాకపోకల వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకారణంగా ఓ వ్యక్తి మరణించాడని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మామూళ్ల మత్తులో పడి ఇసుక తవ్వకాలు, రవాణాను పట్టించుకోలేదని ఆరోపించారు. ఇసుక లారీల కారణంగా ఇంకా ఎన్ని ప్రాణాలు పోవాలి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు దుస్తులు పంపిణీ

మునగపాక, న్యూస్‌లీడర్: మండల కేంద్రం మునగపాక పంచాయతీ కార్యాలయం వద్ద కుష్టు వ్యాధిగ్రస్తులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి, సర్పంచ్ టెక్కలి రమణబాబు, ఎంపీటీసీ రాజాన రూపావతి, పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమార్ చేతులమీదుగా కుష్టు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, చీరలు, చెప్పులు పంపిణీ చేశారు. డీపీఎం షారా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, పారా మెడికల్ ఆఫీసర్లు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు అధికమైన చీడపీడలు



జర్జంగి వద్ద వేరు శనగ సాగు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్:

మండలంలోని 38 పంచాయతీ ల్లో ఈ రబీ సీజన్‌లో రైతన్న సాగు చేసిన వేరుశనగ పైరుకు చీడపీడలు అధికం కావడంతో రైతులు దిక్కుతో చని స్థితిలో క్రిమిసంహారక మందు లును పిచకారీ చేసినా చీడపీడలు తగ్గడం లేదు. ఈ రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా సుమారు 2వేలు హెక్టార్లల్లో వంశధార కాలువ కింద, చెరువుల కింద ఉన్న భూములలో వేరుశనగ పైరు సాగుచేయడం జరిగింది. ప్రధానంగా వ్యవసాయాధికారులు భూసార పరీక్షలు నిర్వహించి సంబంధిత భూములలో ఏమైనా లోపాలు ఉంటే పరీక్షలు చేసి నివేదికలను రైతులకు సమర్పించారు. అయితే రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలు సాగు చేసినా చీడపీడ బాధ పంటలకు తప్పడం లేదు. ఈ ప్రాంతాంలో రైతులు ముఖ్యంగా వ్యవసాయ జీవన విధానంతోనే జీవిస్తున్నారు. గత ఐదారేండ్లుగా వరుస కరువులతో సాగు చేసిన వరి పైరు పూర్తి స్థాయిలో అపార నష్టాలకు గురైనా రైతులకు వ్యవసాయంపై మక్కువ చావక విధిలేని పరిస్థితుల్లో ఈ యేడు కూడా వేరుశనగ పైరును పెద్ద ఎత్తున సాగుచేశారు. ప్రస్తుతం నెల రోజుల వేరుశనగ పైరు పూర్తి స్థాయిలో అపార నష్టాలకు గురైనా రైతులకు వ్యవసాయంపై మక్కువ చావక విధిలేని పరిస్థితుల్లో ఈ సంవత్సరం కూడా వేరుశనగ పైరును పెద్దఎత్తున సాగు చేశారు. ప్రస్తుతం నెల రోజుల వేరుశనగ పైరుకు వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఆకుమచ్చ తెగులు, వివిధ రకాల తెగుళ్లు, ముప్పకుళ్లు తెగుళ్ల వంటి రోగాలు సోకడంతో రైతులు వేలాది రూపాయిలు వెచ్చించి క్రిమిసంహారక మందులు పిచకారీ చేసినా రోగాలు అదుపులోకి రావడం లేదు. దీంతో రైతులు ఈ యేడాదైన రబీలో వేరుశనగ పంట అధిక దిగుబడులు వస్తుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు

పాడేరు, న్యూస్‌లీడర్:

విశాఖ జిల్లా పాడేరులో రెండవ రోజు ప్రారంభమైన సీపీఐ మహాసభలకు సీపీఐ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పి జె. చంద్రశేఖర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పనుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికావన్నారు. పరోక్ష పన్నుల రూపంలో సామాన్య ప్రజల నుంచి లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రత్యక్ష, పరోక్షా పద్ధతిలో కార్పొరేట్ కంపెనీల కు అనుకూలంగా వ్యవహరిస్తోన్న ప్రభుత్వంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వారికి వంత పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వంపైనా ప్రజాగ్రహం తప్పదన్నారు. పన్నుల తగ్గింపులో ఆలసత్వం తగదని, వెంటనే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

విభజన హామీలు నెరవేర్చాలి

పాడేరు, న్యూస్‌లీడర్:

ప్రత్యేకహోదాపై ప్రభుత్వం తనవైఖరి వెల్లడించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.జె. చంద్రశేఖరరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే , విభజన హామీలను అమలు చేయాలన్నారు. విభజన నేటి నుంచి నేటి వరకు పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ ఒక్కటేనని చెప్పారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని, ప్రజల వద్దకు ఏ మొహం పెట్టుకొని వెళ్తారో చెప్పాలని నిలదీశారు. ప్రత్యేక హోదా, విభజన హామీల హామలుకై అవిశ్రాంత పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



శ్రీనివాసరావు శ్రద్ధాంజలిఘటిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:

మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థు లందరూ శనివారం ఒకేచోట కలుసుకున్నారు. ముందుగా తమ తోటి విద్యార్థి అయిన స్వర్గీయ పెంటకోట శ్రీనివాసరావుకు మునగపాక మెయిన్‌రోడ్డు వద్ద గల బస్టాప్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీరంతా మండలంలోని మూలపేట గ్రామం వద్ద గల గంగాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అందరూ కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. అందరూ కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు పలువురు మాట్లాడుతూ ప్రతీ ఏడాది బ్యాచ్‌కు చెందిన వారంతా స్వరీయ శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా కలుసుకోవడం జరుగు తుందన్నారు. అదే విధంగా శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భీశెట్టి విశ్వనాథం, పెంటకోట శివాజీ, వైవీఎస్ అప్పారావు, సూర్యనారాయణ, పెంటకోట గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం ముందు బస్ షెల్టర్ నిర్మిస్తాం



మాట్లాడుతున్న అప్పలరాజు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మోదకొండమ్మ ఆలయం ముందు ఆవరణలో భక్తులు వేచి ఉండే విధంగా బస్ షెల్టర్ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు. శనివారం ఉదయం మోదకొండమ్మ ఆలయంలో కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాథు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడియ్యనాయుడు, పుట్టా నానాజీ, చల్లా రామస్వామి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఆరవ తేదీన మోదకొండమ్మ తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ తీర్థంలో భారీ స్థాయిలో లైటింగు ఏర్పాటు, బాణ సంచాలు, నేలవేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఐదు లక్షలతో నిర్మిస్తున్న వంటషెడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు రూ.40లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపం పూర్తయిందని, త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చదలవాడ జయలక్ష్మి, గెంజి అప్పారావు, లోపెంట రామకృష్ణ, రాకేటి సూకరాజు, చింతాడ శివ పాల్గొన్నారు.

వృథాగా పోతున్న నీరు

పట్టించుకోని అధికారులు



మరమ్మతులు చేయిస్తున్న అప్పలకొండ, సంతోష్‌కుమార్

మాడుగుల, న్యూస్‌లీడర్:

నీటిపారుదలశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సెంగుడీలు గేట్, సుంకమాను గేట్ ప్రాంతాలకు చెందిన రైతుల పొలాలకు వెళ్లాల్సిన నీరు వృథాగా పోవడంతో ఆ పరిస్థితిని గమనించి కోనాం జలాశయం ఛైర్మన్ అళ్ల అప్పలకొండ, కేజేపురం జిల్లా పరిషత్ పాఠశాల స్కూలు కమిటీ ఛైర్మన్ అళ్ల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో శనివారం ఉదయం గేట్లకు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నిసార్లు ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకున్నా ఆలకించే నాథుడే కరువయ్యారన్నారు. నీరు వృథా పోతున్న పరిస్థితిని గమనించి తాము సొంత నిధులతో మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. దీని కారణంగా గేట్లలో నీరు నిల్వ ఉండి రైతుల అవసరాలకు నీరు అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనాం జలాశయం వైస్ ప్రెసిడెంట్ ఆడారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, న్యూస్‌లీడర్:

దేవరాపల్లి మండలం వెంకటరామపురంలో గల స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు యువకులు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆధ్వర్యంలో ఆర్డీఓ సూర్యకళను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రషర్‌కు సంబంధించి అవసరమైన ముడిసరుకు కోసం ఒక సీజ్ చేయబడిన క్వారీలో అక్రమ బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయన్నారు. క్వారీ కారణంగా తమ గ్రామ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని తాము జిల్లా కలెక్టర్, తహశీల్దార్, పర్యావరణశాఖ అధికారులకు గతంలో వినతులు ఇచ్చినట్టుచెప్పారు. అలాగే తమకు ప్రాణ బయం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశామని, కానీ మరుసటిరోజున తమపై కేసు నమోదైనట్టు పేపర్లలో చూసి ఆశ్చర్యపోయామని వారు వాపోయారు. అధికారులు నిబంధనలను ఉల్లంఘించారనడానికి అవసరమైన సాక్ష్యాలు తమవద్ద ఉన్నాయని,ఈ మేరకు విచారణ జరపాలని వారు కోరారు. మాజీ మంత్రి దాడి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న క్వారీపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు లెక్కల శ్రీనివాస్, వనము దేముడు, వనము శ్రీరామ్మూర్తి, దాసరి సంతోష్, లెక్కల శివ, వనము చంద్రునాయుడు, వనము మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం



సమావేశమైన ఆలయ వ్యవస్థాపక కుటుంబీకులు

మునగపాక, న్యూస్‌లీడర్:

మండలంలోని నాగులాపల్లి గ్రామంలో గల శ్రీపర్వత వర్ధిని సహిత శ్రీరామలింగేశ్వరస్వామి దేవా లయ భూములు అన్యాక్రాంతమయ్యా యని ఆలయ వ్యవస్థాపకులు ఆరోపించారు. దేవాలయం ఆవరణలో ఆలయ వ్యవస్థాపక కుటుంబీకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువైన భూములు అన్యాక్రాంత మైనా దేవాదాయశాఖ అధికారులు పట్టించు కోవడంలేదని ఆరోపించారు. ఇక్కడ దేవాలయం నిర్మించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 17వ తేదీన నిర్వహించే శత వసంతాల కార్యక్రమాన్ని కొంత మంది ఏకపక్షంగా చేయడానికి ప్రయత్ని స్తున్నారని అన్నారు. ఈ దేవాల యానికి 17.80 ఎకరాల భూమి ఉంటే దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి 10.29 ఎకరాలకు మాత్రమే వేలం పాటలు నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన 7.51ఎకరాల భూమి కానరాకుండా పోయిందన్నారు. భూముల సర్వే నంబర్లను తారుమారు చేశారని ఆరో పించారు. శత వసంతోత్సవాలను నిర్వహించేందుకు చందాలు వేసుకొని నిర్వహించే స్థాయికి ఆలయ పరువును దిగజార్చారన్నారు. ఈ సమావేశంలో ఏఎంఏఎల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ విల్లూరి అప్పలస్వామి నాయుడు, డాక్టర్ బీఎం నాయుడు, భీముశెట్టి మల్లిఖార్జునరావు, భీముశెట్టి సత్యనారాయణ, ఆడారి ఉమామహేశ్వరరావు, భీశెట్టి శివ ప్రసాదరావు, గణపతి, విల్లూరి రెడ్డమ్మనాయుడు, విల్లూరి మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

వీరవల్లిలో సీసీరోడ్ల నిర్మాణం



సీసీరోడ్డు వేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:

మండలంలోని వీరవల్లి అగ్రహారం గ్రామంలో సర్పంచ్ షేక్‌బీబీ, ఉప సర్పంచ్ దాడి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి శ్మశానం ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్‌బీబీ మాట్లాడుతూ గ్రామంలో లక్ష్మీపురం దగ్గర ఎరుకువాడలో దాడివారి వీధిలో, బ్రాహ్మణ వీధిలో సుమారు వెయ్యి మీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, దీనికి సంబంధించి 30లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రస్తుతం 25లక్షల రూపాయల నిధులతో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోరుకొండ జగదీష్, తాకాశి చరణ్, లక్ష్మణరావు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాతోనే అభివృద్ధి



కళాశాలలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ప్రత్యేక హోదా సాధనతోనే యువతకు ఉద్యోగవకాశాలు ఏర్పడి, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని వైకాపా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కరణం ధర్మశ్రీ అన్నారు. విజయరామరాజపేట గాయత్రీ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక హోదా ఆవశ్యకతపై శనివారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రత్యేకహోదాతో అనేక రాయితీలు వస్తాయని, తద్వారా ప్రతి జిల్లాలో పరిశ్రమలు స్థాపిస్తారని, యువతకు ఉద్యోగవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రత్యేక హోదాతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గత నాలుగేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రత్యేకహోదా కోసం పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ, వైకాపానాయకులు కె.అచ్చింనాయుడు, కర్రి తమ్మునాయుడు,ఎస్.నానాజీ, జొన్నాడ శ్రీను,డి.నారాయణమూర్తి, పాలిమేర కృష్ణ, పీల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా విద్యుత్ చౌర్యం

స్పందించని అధికారులు

చీడికాడ, న్యూస్‌లీడర్:

నిర్ణీత సమయానికి విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే సరఫరా నిలిపివేసే విద్యుత్‌శాఖ బహిరంగంగా విద్యుత్‌చౌర్యం చేస్తూ వ్యవసాయం సాగిచేస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని మంచాల శివారు మంచాల గదబారు గ్రామంలో గ్రామానికి చెందిన ఎంగిలి దేముడు అనే రైతు తమ పొలానికి సాగునీటి కోసం పాత బోరుబావిలో మోటారు అమర్చి ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ చేసి రాత్రి, పగలు తేడా లేకుండా మోటార్ వాడుతున్నారు. ఈ ప్రాంతం లైన్‌మేన్‌కు ఈ విషయం తెలిసినప్పటికీ అతనికి సహకరిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటనపై విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు వద్ద ప్రసావించగా మా విషయం మీ ద్వారానే తెలిసింది. చర్యలు తీసుకుంటామన్నారు.